
మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మా SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. షేర్, సబ్‌స్క్రైబ్, లైక్



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY








సంపుటి 10 | సంచిక : 195 | కర్నూలు | ఆదివారం 23 - 11 - 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


## ఆ బెదిరింపుతో మోదీనే స్వయంగా ఫోన్ చేశారు



భారత్-పాక్ విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

భారత్-పాక్ విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరు దేశాల మధ్య యుద్ధాన్ని తానే ఆపానని మరోసారి చాటింపు వేసుకున్నారు. ఉద్రిక్తతలను ఆపేందుకు రెండు దేశాలను సుంకాలతో మిగతా 2లో

## మరోసారి గాజాపై ఇజ్రాయెల్ మెరుపు దాడి.. 33 మంది మృతి

తాజా దాడుల్లో కనీసం 33 మంది పాలస్తీనీయులు మృతి చెందగా, పలువురు గాయపడ్డారని స్థానిక వైద్యాధికారులు తెలిపారు.



మరోసారి గాజాపై ఇజ్రాయెల్ మెరుపు దాడి చేసింది. తాజా దాడుల్లో కనీసం 33 మంది పాలస్తీనీయులు మృతి చెందగా, పలువురు గాయపడ్డారని మిగతా 2లో

## జీ20 శిఖరాగ్రంలో అమెరికా: దక్షిణాఫ్రికా

జీ20 శిఖరాగ్రం విషయంలో అమెరికా మనసు మార్చుకుందని దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమఫోసా చెప్పారు.



జొహాన్నెస్‌బర్గ్: జీ20 శిఖరాగ్రం విషయంలో అమెరికా మనసు మార్చుకుందని దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమఫోసా చెప్పారు. ఇప్పటి వరకు శిఖరాగ్రాన్ని బాయ్‌కాట్ చేస్తామని మిగతా 2లో

## రాజధాని గ్రామాల్లో నాణ్యమైన విద్యా, వైద్య సదుపాయాలు అందుతాయి



- సోషల్ మీడియాలో రైతుల పోస్టులపై మంత్రి నారాయణ రియాక్షన్
- రాజధానిలోని వెంకటపాలెం, ఉద్దండరాయుని పాలెంలో మంత్రి నారాయణ పర్యటించారు.
- సిటీస్ ప్రాజెక్ట్ ద్వారా చేపట్టిన అంగన్వాడీ, హెల్త్ సెంటర్లు, స్కూల్స్ భవనాలను పరిశీలించారు.

రాజధానిలోని వెంకటపాలెం, ఉద్దండరాయుని పాలెంలో మంత్రి నారాయణ పర్యటించారు. ఈ సందర్భంగా సిటీస్ ప్రాజెక్ట్ ద్వారా చేపట్టిన అంగన్వాడీ, మిగతా 2లో

## రాష్ట్ర వ్యాప్తంగా సంజీవని ప్రాజెక్టు

# అమలుకు ప్రణాళికలు

- వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులతో టెలీకాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు
- ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా సంజీవని ప్రాజెక్టు అమలు చేసేలా ప్రణాళికలు రూపొందించాలని సీఎం చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు.
- వైద్యారోగ్య శాఖ అధికారులతో సమీక్షా సమావేశాన్ని సచివాలయంలో శుక్రవారం నిర్వహించారు.
- సమీక్షలో భాగంగా కుప్పంలో సంజీవని ప్రాజెక్టు అమలు, యూనివర్సిటీ హెల్త్ స్కీం గురించి చర్చించారు.
- ప్రపంచ మత్స్య దినోత్సవం పురస్కరించుకొని సీఎం చంద్రబాబు నాయుడు మత్స్యకారులు, ఆక్వా రైతులకు ఎక్స్ వేదికగా శుభాకాంక్షలను తెలిపారు.
- సుదీర్ఘ సముద్ర తీరం, డెల్టా ప్రాంతం, సరస్సులు, రిజర్వాయర్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని బ్లూ ఎకానమీలో దేశంలోనే ముందు నిలిపాయన్నారు.
- రాష్ట్ర జీఎస్డీపీలోనూ మత్స్య రంగానిదే అగ్ర వాటాగా పేర్కొన్నారు.
- దీనికి మరింత మద్దతిచ్చేలా మత్స్యకారులకు, ఆక్వారైతులకు ప్రోత్సాహకాలు ఇస్తున్నాం అన్నారు.

**ఈ నెల 24 నుంచి రైతన్నా, మీకోసం**

**వ్యవసాయంలో పంచ సూత్రాలపై ఏడు రోజులపాటు కార్యక్రమాలు**

**అగ్రిటెక్‌పై రైతుల్లో చైతన్యం తీసుకువద్దాం**

**బ్లూ ఎకనామీలో ముందు నిలిపాయి**

**మెడికల్ కాలేజీల నిర్మాణంపై చర్చ**



వేట నిషేధ సమయంలో 'మత్స్యకారుల సేవలో' పథకం కింద 1,29,178 మందికి రూ.20,000 చొప్పున ఆర్థికసాయంగా రూ.259 కోట్లు అందించామని వెల్లడించారు. గంగపుత్రులు కోరుకున్నట్టుగా 217 జీవో రద్దు చేసి సొసైటీలకే హక్కు కల్పించామి గుర్తు చేశారు.

ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా సంజీవని ప్రాజెక్టు అమలు చేసేలా ప్రణాళికలు రూపొందించాలని సీఎం చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు .వైద్యారోగ్య శాఖ అధికారులతో సమీక్షా సమావేశాన్ని సచివాలయంలో శుక్రవారం నిర్వహించారు. సమీక్షలో భాగంగా కుప్పంలో సంజీవని ప్రాజెక్టు అమలు, యూనివర్సిటీ హెల్త్ స్కీం గురించి చర్చించారు. జనవరి నుంచి చిత్తూరు జిల్లాలో పథకం అమలు కానున్న నేపథ్యంలో.. మిగతా 2లో

## లిక్కర్ కేసుతో సంబంధమే లేదు.. ఆస్తుల అటాచ్ ధర్మం కాదు



- నా ఆస్తులు జప్తు చేయడం ధర్మం కాదు
- ఏపీలో లిక్కర్ కుంభకోణం కేసులో తనకు ఎలాంటి ప్రమేయం లేదన్నారు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి.
- వందల ఏళ్ల నుంచి తన కుటుంబ సభ్యుల నుంచి సంక్రమించిన ఆస్తులను సిట్ అటాచ్‌మెంట్‌లోకి తెచ్చారు..

ఏపీలో లిక్కర్ కుంభకోణం కేసులో తనకు ఎలాంటి ప్రమేయం లేదన్నారు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి. మిగతా 2లో

## సిట్ అధికారులకు

# అన్నీ నిజాలే చెప్పా

**నెయ్యిలో అవినీతి ఆరోపణలను ఖండించిన సుబ్బారెడ్డి**

సిట్ విచారణ అనంతరం వైవీ సుబ్బారెడ్డి కీలక వ్యాఖ్యలు.. అప్పన్న నా పీఏ కాదు!

వైవీ సుబ్బారెడ్డి నివాసంలో 12 గంటల పాటు సిట్ విచారణ

కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్న అధికారులు



తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీకి కల్తీ నెయ్యి సరఫరా చేసిన కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం మిగతా 2లో

## రేవంత్ రెడ్డికి రైతుల ఆత్మహత్యాయత్నాలు కనిపించడం లేదా..?



"ఒక్క రైతు కూడా భూ సమస్య వల్ల ఆత్మహత్య చేసుకోకూడదు. రైతుల భూమి హక్కులు 100 శాతం కాపాడతాం" అని ఎన్నికల ప్రచారంలో అదరగొట్టిన రేవంత్ రెడ్డికి మీ పార్టీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల వద్ద, తహసిల్దార్ కార్యాలయాల వద్ద జరుగుతున్న రైతు ఆత్మహత్యాయత్నాలు కనిపించడం లేదా? అని మాజీ మంత్రి హరీశ్‌రావు సూటిగా ప్రశ్నించారు.

"ఒక్క రైతు కూడా భూ సమస్య వల్ల ఆత్మహత్య చేసుకోకూడదు. మిగతా 2లో

## హైదరాబాద్‌లో జగన్ తీరు న్యాయవ్యవస్థను

# హేళన చేసేలా ఉంది

**జగన్ కోర్టుకు హాజరవుతూ బలప్రదర్శన చేశారు**

జగన్ వంటి ఆర్థిక నేరస్థుడి వెనుక నడిచే వారు ఆలోచించాలని సూచన

వైఎస్ జగన్ హైదరాబాద్‌లో వ్యవహరించిన తీరు న్యాయవ్యవస్థను హేళన చేసేలా ఉందని ఆంధ్రప్రదేశ్ మంత్రి కొల్లు రవీంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తీవ్రమైన ఆర్థిక నేరాల్లో ఇప్పటి వరకు కోర్టులకు హాజరుకాకుండా ఆయన డ్రామాలు ఆడారని విమర్శించారు.



వైఎస్ జగన్ హైదరాబాద్‌లో వ్యవహరించిన తీరు న్యాయవ్యవస్థను హేళన చేసేలా ఉందని ఆంధ్రప్రదేశ్ మంత్రి కొల్లు రవీంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మిగతా 2లో

## రేవంత్ ప్రజా పాలన లాగానే ఉంది ఈ డాంబర్ రోడ్డు




- రాష్ట్ర వ్యాప్తంగా నిర్మిస్తున్న రహదారులు నాసిరకంగా ఉన్నాయని రేవంత్ రెడ్డి సర్కార్‌పై ప్రజలు మండిపడుతున్నారు. రేవంత్ రెడ్డి ఇలాకాలో కూడా రోడ్ల నిర్మాణం నాసిరకంగా ఉంది.
- మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండలం బోడగుట్ట పంచాయతీ పరిధిలోని దేవునిగుట్ట తండాలో రూ. కోటితో బీటీ రోడ్డు నిర్మించారు.

## తెలంగాణ ప్రవాసులకు ప్రభుత్వం అండగా ఉంటుంది



- గల్ఫ్ దేశాల్లో ఉన్న తెలంగాణ ప్రవాసులకు ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉందన్న రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.
- ఎన్నికలకు ముందు చెప్పినట్లు ప్రజా పాలన ప్రభుత్వంలో గల్ఫ్ సంక్షేమం కోసం ప్రత్యేక కార్యక్రమాలు తీసుకున్నామని వారి పిల్లల విద్య కోసం ప్రత్యేక సీట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు.

గల్ఫ్ దేశాల్లో ఉన్న తెలంగాణ ప్రవాసులకు ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉందన్న రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.ఎన్నికలకు ముందు చెప్పినట్లు మిగతా 2లో

## ఆ బెదిరింపుతో మోదీనే స్వయంగా ఫోన్ చేశారు

బెదిరించినట్లు చెప్పారు. దీంతో ప్రధాని మోదీ తాము యుద్ధానికి వెళ్లబోమంటూ తనకు ఫోన్ చేసినట్లు ట్రంప్ తెలిపారు.'నేను యుద్ధాలు ఆపడంలో నిపుణుడిని. ఇప్పటికే అనేక దేశాల మధ్య ఉద్రిక్తతలను ఆపాను. భారత్-పాక్ మధ్య యుద్ధాన్ని కూడా నేనే ఆపాను. రెండు దేశాల మధ్య అణుయుద్ధం జరగకుండా అడ్డుకున్నాను. 350 శాతం భారీ సుంకాలు విధిస్తానని బెదిరించడంతో ఇది సాధ్యమైంది. ఈ బెదిరింపులతో యుద్ధానికి వెళ్లడం లేదంటూ ప్రధాని మోదీ స్వయంగా నాకు ఫోన్ చేశారు' అంటూ ట్రంప్ వ్యాఖ్యానించారు.కాగా, ఈ ఏడాది మే నుంచి ట్రంప్ 60 సార్లకుపైనే ఇలాంటి వ్యాఖ్యలు చేశారు. పాక్-భారత్ మధ్య యుద్ధం తానే ఆపానంటూ ప్రపంచ వేదికగా చెప్పుకుంటున్నారు. అయితే, ఈ విషయంలో భారత్ మాత్రం మూడో వ్యక్తి మధ్యవర్తిత్వాన్ని మొదటి నుంచి ఖండిస్తూ వస్తోంది. స్వయంగా ప్రధానే ఈ విషయాన్ని చెప్పినప్పటికీ.. ట్రంప్ ప్రకటనలు మాత్రం ఆగడం లేదు. ఏదో ఒకచోట భారత్-పాక్ అంశాన్ని ప్రస్తావిస్తూ.. రెండు దేశాల మధ్య యుద్ధం ఆపింది తానే అంటూ ప్రచారం చేసుకుంటున్నారు.

## మరోసారి గాజాపై ఇజ్రాయెల్ మెరుపు దాడి.. 33 మంది మృతి

స్థానిక వైద్యాధికారులు తెలిపారు.అమెరికా మద్దతుతో నెల క్రితం అమల్లోకి వచ్చిన కాల్పుల విరమణ తర్వాత చోటుచేసుకున్న అత్యంత తీవ్రమైన దాడిగా ఇది నిలిచింది. ఖాన్ యూనిస్‌లోని నజర్ ఆసుపత్రి వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం.. ఇరానుంచి తరలించబడిన నిరాశ్రయుల టెంట్లపై జరిగిన నాలుగు ఎయిర్‌స్ట్రైక్‌లలో 17 మంది మృతదేహాలు ఆసుపత్రికి చేరాయి, వీరిలో ఐదుగురు మహిళలు, ఐదుగురు చిన్నారులు ఉన్నారు.గాజా సిటీ లో జరిగిన రెండు వేర్వేరు వైమానిక దాడుల్లో మరో 16 మంది మృతి చెందగా.. వారిలో ఏడుగురు పిల్లలు, ముగ్గురు మహిళలు ఉన్నట్లు గుర్తించారు. ఖాన్ యూనిస్‌లో తమ సైనికులపై కాల్పులు జరగడంతో ప్రతిగా దాడులు చేశామని ఇజ్రాయెల్ పేర్కొనగా, తమ వైపు ఎలాంటి నష్టం జరగలేదని కూడా తెలిపింది. ఈ దాడులను హమాస్ "ఘోర హత్యాకాండ"గా ఖండిస్తూ, ఇజ్రాయెల్ సైనికులపై తమవారు కాల్పులు జరపలేదని స్పష్టం చేసింది. గాజా ప్రజలు రెండు సంవత్సరాల యుద్ధం ఎప్పుడు ఆగలేదనే భావనలో ఉన్నామని, కాల్పుల విరమణ అమల్లో ఉన్నప్పటికీ ఇప్పటివరకు 300 మందికి పైగా ఇజ్రాయెల్ దాడుల్లో ప్రాణాలు కోల్పోయినట్టు స్థానిక అధికారులు చెబుతున్నారు.

## జీ20 శిఖరాగ్రంలో అమెరికా: దక్షిణాఫ్రికా

చెప్పిన అగ్రరాజ్యం ఇప్పుడు పాల్గొనేందుకు సానుకూలత వ్యక్తపర్చిందని ఆయన అన్నారు. ఆఖరి క్షణంలో ఈ మేరకు తమకు సందేశం అందడంతో అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లను మారుస్తున్నా మన్నారు. మైనారిటీ శ్వేత జాతీయులపై దక్షిణాఫ్రికా ప్రభుత్వం వేధింపులకు పాల్పడు తున్నందున తాము ఆ దేశంలో జరిగే జీ20 శిఖరాగ్రాన్ని బహిష్కరిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇప్పటికే ప్రకటించడం తెల్సిందే. దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమాఫోసా అధ్యక్షతన రెండు రోజుల పాటు జరిగే ఈ సమావేశాలు శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి.

## రాజధాని గ్రామాల్లో నాణ్యమైన విద్యా, వైద్య సదుపాయాలు అందుతాయి

హెల్త్ సెంటర్లు, స్కూల్స్ భవనాలను పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ... అమరావతిలో సిటీస్ ప్రాజెక్ట్ ద్వారా 15 అంగన్వాడీ భవనాలు, 14 పీహెచ్‌సీ భవనాలు, 14 స్కూల్స్, ఒక మల్టీపర్పస్ శ్మశాన వాటిక నిర్మించామన్నారు. వీటి ద్వారా రాజధాని గ్రామాల్లో నాణ్యమైన విద్యా, వైద్య సదుపాయాలు అందుతాయని వెల్లడించారు.రాజధాని రైతులకు ఇచ్చిన ప్లాట్లలో మౌళిక వసతుల పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. మూడేళ్లలో రాజధాని నిర్మాణ పనులు పూర్తవుతాయని ప్రకటించారు. రాజధానిలో మొత్తం 69,421 మంది రైతులకు 61,433 ప్లాట్ల రిజిస్ట్రేషన్‌లు పూర్తి అయ్యాయన్నారు. ఇంకా కేవలం 2270 మంది రైతులకు 7988 ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉందని తెలిపారు. ప్రతి రోజూ 30 నుంచి 40 రిజిస్ట్రేషన్‌లు జరుగుతున్నాయని అన్నారు. గత 21 రోజుల్లో 231 మందికి 443 ప్లాట్ల రిజిస్ట్రేషన్లను పూర్తి చేశామని మంత్రి తెలిపారు. మొత్తం 30,635 మంది రైతులలో 29,644 మందికి ప్లాట్ల కేటాయింపు పూర్తయిందన్నారు. ఇంకా 991 మంది రైతులకు మాత్రమే ప్లాట్ల కేటాయింపు చేయాల్సి ఉందని పేర్కొన్నారు.కొందరు రైతులు తమకు కావలిసిన చోటే ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయాలని అడుగుతున్నారని.. ఒకరిద్దరు రైతులు అనవసరంగా సోషల్ మీడియాలో రకరకాల పోస్టులు పెట్టారని అన్నారు. రాజధాని రైతులకు ఎవరికీ అన్యాయం జరగదని.. రైతులకు ఏ సమస్య ఉన్నా పరిష్కరిస్తామని మంత్రి నారాయణ తేల్చిచెప్పారు.

## లిక్కర్ కేసుతో సంబంధమే లేదు.. ఆస్తుల అటాచ్ ధర్మం కాదు

వందల ఏళ్ల నుంచి తన కుటుంబ సభ్యుల నుంచి సంక్రమించిన ఆస్తులను సిట్ అటాచ్‌మెంట్‌లోకి తెచ్చారు.. ఇది ధర్మం కాదని ఆవేదన వ్యక్తం చేశారు. నిజానిజాలు ప్రజలకు తెలియాలన్నారు.ఏసీబీ కోర్టులో మేజిస్ట్రేట్ ఎదుట చెవిరెడ్డి భాస్కరరెడ్డి మాట్లాడుతూ.. నేను లిక్కర్ వ్యాపారం చేయలేదు. ఒక్క రూపాయి కూడా లిక్కర్ నుంచి సంపాదించలేదు. రియల్ ఎస్టేట్ చేసి నేను సంపాదించుకున్నాను. లిక్కర్ స్కాం కేసుతో నాకు ప్రమేయం లేదు. నా కుటుంబం అంతా మద్యం కేసు వల్ల చిన్నాభిన్నం అయ్యింది. వందల ఏళ్ల నుంచి సంక్రమించిన ఆస్తులను అటాచ్‌మెంచ్‌లోకి తెవడం ధర్మం కాదు. నేను కష్టపడి సంపాదించిన వాటిని లిక్కర్ ద్వారా సంపాదించాను అని చెప్తున్నారు. నేను మీకు ఇప్పుడు చెప్పకపోతే నేను నిజంగా తప్పు చేసాను అనుకుంటారు. నిజం ఏంటీ అనేది ప్రజల్లోకి వెళ్లాలి. మీకు తెలియాలి. కూటమి ప్రభుత్వం సంతృప్తి చెందే వరకు నన్ను జైల్లో పెట్టినా నాకు భయం లేదు. ఎన్ని రోజులు అయినా జైల్లో ఉంటాను' అని చెప్పుకొచ్చారు. ఏపీ లిక్కర్ స్కాం కేసులో తన ఆస్తులను జప్తు చేయడం పట్ల వైసీపీ నేత చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి స్పందించారు. మద్యం కుంభకోణంలో తనకు ఎలాంటి ప్రమేయం లేదని ఆయన స్పష్టం చేశారు. వందల ఏండ్ల నుంచి తమ కుటుంబసభ్యులకు సంక్రమించిన ఆస్తులను సిట్ అటాచ్‌మెంట్ చేసిందని తెలిపారు. ఇది ధర్మం కాదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.విజయవాడ ఏసీబీ కోర్టులో శుక్రవారం మెజిస్ట్రేట్‌ఎదుట చెవిరెడ్డి మాట్లాడుతూ.. తను ఎలాంటి లిక్కర్ వ్యాపారం చేయలేదని తెలిపారు. ఒక్క రూపాయి కూడా మద్యం ద్వారా సంపాదించలేదని పేర్కొన్నారు. రియల్ ఎస్టేట్ ద్వారా మాత్రమే సంపాదించానని చెప్పారు. లిక్కర్ స్కాం కేసుతో తనకు ఎలాంటి ప్రమేయం లేదని స్పష్టం చేశారు. ఈ కేసుల వల్ల నా కుటుంబం మొత్తం చిన్నాభిన్నమైందని ఆవేదన వ్యక్తం చేశారు.వందల ఏండ్ల నుంచి సంక్రమించిన ఆస్తులను అటాచ్‌మెంట్ చేయడం ధర్మం కాదని చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అన్నారు. నేను కష్టపడి సంపాదించిన దాన్ని లిక్కర్ ద్వారా సంపాదించానని ఆరోపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై నేను మాట్లాడకపోతే నిజంగానే తప్పు చేశానని జనాలు అనుకుంటారని అన్నారు. నిజానిజాలు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. కూటమి ప్రభుత్వం సంతృప్తి చెందే వరకు నన్ను జైలులో పెట్టినా భయం లేదు.. ఎన్ని రోజులైనా జైలులో ఉంటానని స్పష్టం చేశారు.

## రేవంత్ ప్రజా పాలన లాగానే ఉంది ఈ డాంబర్ రోడ్డు

రాష్ట్ర వ్యాప్తంగా నిర్మిస్తున్న రహదారులు నాసిరకంగా ఉన్నాయని రేవంత్ రెడ్డి సర్కార్‌పై ప్రజలు మండిపడుతున్నారు. రేవంత్ రెడ్డి ఇలాకాలో కూడా రోడ్ల నిర్మాణం నాసిరకంగా ఉంది. మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండలం బోడగుట్ట పంచాయతీ పరిధిలోని దేవునిగుట్ట తండాలో రూ. కోటితో బీటీ రోడ్డు నిర్మించారు. నిర్మించిన 24 గంటలకే చేతితో పీకితే, పెచ్చులుగా ఊడిపోయింది డాంబర్ రోడ్డు. ఇంత నాసిరకంగా రోడ్డు నిర్మించడం ఏంటని నిలదీయగా, ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి తండా వాసులను కాంట్రాక్టర్ బెదిరింపులకు గురి చేశాడు. ప్రభుత్వ అధికారులు అవినీతికి పాల్పడడంతోనే, ఇలాంటి నాసిరకం నిర్మాణాలు జరుగుతున్నాయని గ్రామస్తులు మండిపడుతున్నారు.ఈ నాసిరకం రోడ్లపై బీఆర్ఎస్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్రంగా స్పందించారు. అచ్చం తెలంగాణ ప్రభుత్వ ప్రజా పాలన లాగానే ఉంది ఈ డాంబర్ రోడ్డు. ఇట్లాంటి ఫేక్ రోడ్లను మనం నిర్మించుకుంటూ బీహారీలను నిందించడం సరికాదు అని పేర్కొన్నారు. ఈ రోడ్ల మీద నమ్మకం లేకనే మన మంత్రి వెంకన్న హెలికాప్టర్‌ను విరివిగా వాడుతున్నట్లుంది. ఇంకా ఏ మోహం పెట్టుకోని డిసెంబర్‌లో ప్రజాపాలన వారోత్సవాలు ఫెయిల్యూర్ సిటీలో? నిర్వహిస్తారని ఆర్ఎస్పీ ప్రశ్నించారు.

## తెలంగాణ ప్రవాసులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

ప్రజా పాలన ప్రభుత్వంలో గల్ఫ్ సంక్షేమం కోసం ప్రత్యేక కార్యక్రమాలు తీసుకున్నామని వారి పిల్లల విద్య కోసం ప్రత్యేక సీట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు.గురువారం మంజీరా ఐఏఎస్?అధికారుల అతిథి గృహంలో తెలంగాణ ఎన్నారై అడ్వైజరీ కమిటీతో సమావేశమై కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న ఓవర్సీస్ మొబిలిటీ బిల్ -2025 పై చర్చించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గల్ఫ్ కార్మికులకు ఇతర దేశాల్లో ఉన్న ప్రవాస తెలంగాణ ప్రజలకు వారికి అన్ని రకాలుగా ఎన్నారై అడ్వైజరీ కమిటీ అండగా ఉంటుందని, గతంలో ఉపాధి కి మాత్రమే పోయేవారు..ఇప్పుడు సాంకేతికత తో పాటు అని రంగాల వారు అక్కడికి వెళ్తున్నారని తెలిపారు.ల్ఫ్ లో చనిపోయిన కార్మికుల కుటుంబాలకు 2023 డిసెంబర్ 7 నుండి వారికి 5 లక్షల చొప్పన ఆర్థిక సహాయం అందిస్తుంది. హుస్నాబాద్ నియోజకవర్గంలో విదేశాల్లో ఉండి ఇబ్బందులు పడుతున్న వారి గురించి ఈ ఎన్నారై ప్రతినిధులకు చెప్పగానే అక్కడి ఎంబసీ అధికారులతో మాట్లాడి వారి సమస్యలు పరిష్కారం చేసేవారిని చెప్పారు.ఇప్పటికీ కూడా చదువురాని అమాయక ప్రజలు ఉపాధి కోసం వెళ్లేవారిని కొన్ని బోగస్ కంపెనీలు మోసం చేస్తున్నాయని మండిపడ్డారు.టామ్ కం కంపనీ ద్వారా మంచి శిక్షణ ఇచ్చి విదేశాల్లో మంచి జీతాలతో అక్కడ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారు. ఎన్నారై సెల్ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, విదేశాల వ్యవహారాలు కేంద్ర ప్రభుత్వం చేతిలో ఉంటుందన్నారు. దేశంలో అన్ని రాష్ట్రాల కంటే మన దగ్గర నుండి ఈ బిల్లులో ప్రామాణికంగా ఉండే అంశాలు చేర్చాలని డిమాండ్ చేశారు.తెలంగాణ ప్రవాస నివసితులకు అడ్వైజరీ కమిటీ వారి అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. జిల్లాల్లో కూడా గల్ఫ్ ప్రభావితం ఉన్న ప్రాంతాల్లో పర్యటించి వారి సమస్యలు అడిగి తెలుసుకోని వారి సలహాలు సూచనలు స్వీకరించాలని కోరారు

## రాష్ట్ర వ్యాప్తంగా సంజీవని ప్రాజెక్టు అమలుకు ప్రణాళికలు

అక్కడ విజయవంతమైన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు.ఆదోని, మదనపల్లె, మార్కాపురం, పులివెందులల్లో మెడికల్ కాలేజీలను తొలి విడతలో నిర్మించనున్నారు. పీపీపీ ప్రాతిపదికన చేపట్టనున్న ఈ మెడికల్ కాలేజీల నిర్మాణం గురించి అధికారులతో మాట్లాడారు. విద్యార్థులు, ప్రజలు, సామాజిక ప్రయోజనాలను ఆశించి మెడికల్ కాలేజీల నిర్మాణం జరుగుతోందన్నారు. పీపీపీ విధానంలోనే బోధనాసుపత్రులు వేగంగా అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని సీఎం తెలిపారు.ప్రపంచ మత్స్య దినోత్సవం పురస్కరించుకొని సీఎం చంద్రబాబు నాయుడు మత్స్యకారులు, ఆక్వా రైతులకు ఎక్స్ వేదికగా శుభాకాంక్షలను తెలిపారు. సుదీర్ఘ సముద్ర తీరం, డెల్టా ప్రాంతం, సరస్సులు, రిజర్వాయర్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని బ్లూ ఎకానమీలో దేశంలోనే ముందు నిలిపాయన్నారు. రాష్ట్ర జీఎస్డీపీలోనూ మత్స్య రంగానిదే అగ్ర వాటాగా పేర్కొన్నారు. దీనికి మరింత మద్దతిచ్చేలా మత్స్యకారులకు, ఆక్వారైతులకు ప్రోత్సాహకాలు ఇస్తున్నాం అన్నారు. వేట నిషేధ సమయంలో 'మత్స్యకారుల సేవలో' పథకం కింద 1,29,178 మందికి రూ.20,000 చొప్పున ఆర్థికసాయంగా రూ.259 కోట్లు అందించామని వెల్లడించారు. గంగపుత్రులు కోరుకున్నట్టుగా 217 జీవో రద్దు చేసి సొసైటీలకే హక్కు కల్పించామి గుర్తు చేశారు. ఆక్వారంగం బలోపేతానికి రూ.1.50కే యూనిట్ విద్యుత్ అందించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఆక్వారంగాన్ని ఆంధ్రప్రదేశ్‌కు ఆశాకిరణంలా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తామని మాటిచ్చారు.వ్యవసాయ రంగంలో సమూల మార్పుల ద్వారా సాగును లాభసాటిగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం పలు కార్యక్రమాలను చేపడుతోంది. ఇందులో భాగంగా పంచ సూత్రాల ద్వారా రైతులకు మేలు చేసే కార్యక్రమాలపై దృష్టి సారించింది. ఈ క్రమంలో ఈ నెల 24 నుంచి కార్యక్రమాలు చేపట్టనుంది. 24వ తేదీ నుంచి 29వ తేదీ వరకు ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రతి రైతు ఇంటికి వెళ్లనున్నారు. డిసెంబర్ 3వ తేదీన రైతు సేవా కేంద్రాల పరిధిలో వర్క్‌షాపులు చేపట్టనున్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అనుబంధ రంగాలు, మార్కెటింగ్ శాఖ అధికారులు పాల్గొననున్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాల అధికారులతో పాటు రైతు సేవా కేంద్రాల సిబ్బందితో సహా 10 వేల మందితో ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. అన్నదాతల సంక్షేమం కోసం, సాగు విధానంలో తీసుకురావాల్సిన మార్పులపై ముఖ్యమంత్రి ప్రకటించిన పంచ సూత్రాలపై రైతులకు అవగాహన కల్పించే అంశంపై టెలికాన్ఫరెన్స్‌లో ఆయా శాఖలకు దిశానిర్దేశం చేశారు.ఈ మేరకు రాష్ట్రంలో క్షేత్ర స్థాయిలో నిర్వహించాల్సిన కార్యక్రమాలకు సంబంధించిన షెడ్యూల్ ప్రకటించారు. ఈ కార్యక్రమానికి 'మీకోసం రైతన్నా' పేరుతో కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రైతు సేవా కేంద్రాల్లో పనిచేసే సిబ్బంది ఈ కార్యక్రమంలో కీలక భూమిక పోషించనున్నారు.ఈ సందర్భంగా టెలికాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ "గత 7 నెలలుగా రైతులను, వ్యవసాయాన్ని ముందుకు తీసుకువెళ్తున్నాం. ఇప్పటికే అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ కింద దాదాపు 46.50 లక్షల మందికి పైగా రైతులకు రెండు విడతలుగా రూ.14 వేలు జమ చేశాం. రెండు విడతల్లో కలిపి రూ.6,310 కోట్లు రైతులకు చెల్లించాం. బిందు సేద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. పొలం పిలుస్తోంది కార్యక్రమం కూడా చేపట్టాం. ఇలాంటి వాటితో పాటు వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి చేయడం ద్వారా అన్నదాతలకు మరింత మేలు చేకూర్చేలా పంచ సూత్రాలను ప్రకటించాం. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్దతు అనే అంశాలతో పంచ సూత్రాల విధానాన్ని చేపట్టాం. ఈ పంచసూత్రాలను ప్రతి రైతుకే కాకుండా రైతు కుటుంబ సభ్యులకు కూడా అవగాహన కల్పించాలి. రైతులతో పాటు పాడి రైతులు, పౌల్ట్రీ, గొర్రెల పెంపకం దారులు, ఆక్వా, ఉద్యాన, సెరీ కల్చర్ రైతులకూ అవగాహన కల్పించాలి. ఈ కార్యక్రమాన్ని రైతు సేవా కేంద్రాల్లోని సిబ్బంది ముందుండి చేపట్టాలి. దీంతో పాటు వర్క్‌షాప్‌లు కూడా నిర్వహించాలి. ప్రతి రైతు సేవా కేంద్రాల్లో యాక్షన్ ప్లాన్ చేయాలి" అని పేర్కొన్నారు.రైతులకు వ్యవసాయం గిట్టుబాటు అయ్యేలా ఆధునిక పద్ధతుల ద్వారా పంటలకు మరింత విలువ జోడించేలా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఇంటింటికీ వెళ్లి వివరించాలని అన్నారు. శాస్త్రీయ వ్యవసాయంతోనే రైతుకు గిట్టుబాటు అవుతుందని, ప్రకృతి సేద్యాన్ని మరింతగా ప్రోత్సహిస్తున్నట్లు వెల్లడించారు. దీని వల్ల భూసార రక్షణతో పాటు ఆరోగ్యం కూడా బాగుంటుందని ముఖ్య మంత్రి అన్నారు. ఇప్పటికే ఆయా ఉత్పత్తులకు సర్టిఫికేషన్‌తో పాటు ట్రేసబిలిటీ చేస్తున్నామని, రైతు బజార్లలోనూ ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను మరింత ప్రోత్సహించాలని అన్నారు. కడపలో ప్రకృతి సాగును కూడా పరిశీలించానని, ఆ సాగు రైతులు చాలా సంతృప్తిగా ఉన్నారని పేర్కొన్నారు. ప్రైవేట్ ఎరువుల దుకాణాల కంటే గ్రోమోర్ కేంద్రాల్లోని ఎరువుల ధర తక్కువగా ఉందని అన్నారు."రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గాలి. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేస్తే ఉత్పత్తులకు మేలు కలుగుతుంది. రైతుల ఏ పంటలు సాగు చేశారు, వారికి ఎటువంటి సాయం కావాలనేది నేరుగా తెలుసుకోవాలి. సాగులో పురుగుమందుల వినియోగం వల్ల జరిగే నష్టాలను రైతులకు స్పష్టం గా అర్థమయ్యేలా వివరించాలి. దీంతో పాటు తక్కువ వినియోగం వల్ల కలిగే లాభాలను, సేంద్రీయ సేద్యం ద్వారా పండించిన ఉత్పత్తులకు విదేశాల్లో డిమాండ్ ఏ స్థాయిలో ఉందనేది వివరించాలి.

## డా. కొప్పుల విజయ్ కుమార్ కు మరోసారి దక్కిన అరుదైన గౌరవం



### అమెరికన్ యూనివర్సిటీ ద్వారా " వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ " లో చోటు

**పాండిచ్చేరి, నవంబర్ 22 (శ్రీచక్ర):** సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్, ప్రముఖ న్యాయవాది డా. కొప్పుల విజయ్ కుమార్ కి రెండవ సారి " వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ " లో చోటు దక్కింది. నవంబర్ ఈ నెల 22వ తేది పాండిచ్చేరిలో అమెరికన్ విజ్డం పీస్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో కాన్వొకేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా. కొప్పుల విజయ్ కుమార్ కు " సోషియల్ సర్వీస్ – లీగల్ మేనేజ్మెంట్ సర్వీస్ " అనే రంగం పైన డా. ఎస్. జయ కృష్ణన్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పి. ఎఫ్. ఐ, ఎన్. బి. ఎస్. ఎస్ నేషనల్ డిప్యూటీ చైర్మన్, 17 సార్లు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ హోల్డర్, అసోసియేట్ డైరెక్టర్ ఇన్ సిల్వర్ స్క్రీన్ వరల్డ్ రికార్డ్ ట్రైనర్ డా. అరుణ్ చిన్న దురై, చెన్నై హైకోర్టు న్యాయవాది ఎం. ప్రభాకరణ్ మరియు అమెరికన్ విజ్డం పీస్ యూనివర్సిటీ అధికారులు, ప్రతినిధుల చేతుల మీదుగా ఈ అరుదైన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ ను అందచేశారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ ఇంతటి గొప్ప అవార్డులు రావడం అనేది సామాన్యమైన విషయం కాదు, ఎంతో శ్రమ, కృషి, పట్టుదల, ఓపిక, సహనం, కష్టం, భాదలు అన్నీ తట్టుకొని నిలబడి ఒడి దుడుకులకు భయపడకుండా అహర్నిశలు శ్రమిస్తూ ముందుకు సాగిపోతున్నాము కాబట్టే ఈ అవార్డు దక్కింది అని ఆనందం వ్యక్తం చేశారు. ఎన్నో సంవత్సరాలనుండి ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి ఉచితంగా రక్త ధానం చేయడం, మెగా రక్త ధాన శిభిరాలు ఏర్పాటు చేయడం, ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించడం, అనాధ పిల్లలకు, నిరాశ్రయులకు అన్నదానం చేయడం,



ఉచితంగా బట్టలు పంపిణీ చేయడం, పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటడం, పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం మరియు ఉచిత న్యాయ సహాయం అందించడం, మానవ హక్కుల పరిరక్షణ కోసం డా. బాబాసాహెబ్ అంబేద్కర్ గారి ఆశయ సాధనలో భారత రాజ్యాంగాన్ని పరిరక్షిస్తూ అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం లాంటి ఎన్నో కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. ఈ అవార్డు రావడానికి కృషి చేసిన అమెరికన్ విజ్డమ్ పీస్ యూనివర్సిటీ వారికి, ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

## సిట్ అధికారులకు అన్నీ నిజాలే చెప్పా

విచారణను వేగవంతం చేసింది.గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో టీటీడీ చైర్మన్‌గా పనిచేసిన వైవీ సుబ్బారెడ్డి ని గురువారం సుదీర్ఘంగా విచారించింది. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో ఉదయం 11 గంటల నుంచి రాత్రి 10:30 గంటల వరకు దాదాపు 12 గంటల పాటు సిట్ అధికారులు ఆయనపై ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ క్రమంలోనే విచారణ అనంతరం వైవీ సుబ్బారెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. విచారణలో సిట్ అధికారులకు అన్నీ నిజాలే చెప్పానని అన్నారు.కల్తీ నెయ్యి విషయంలో నిజానిజాలు తెలియదానికి తాను కూడా సుప్రీం కోర్టులో పిటిషన్ వేశానని తెలిపారు. దర్యాప్తుకు అన్ని విధాలుగా సహకరిస్తానని అన్నారు. తన దగ్గర పీఏగా పని చేసిన వ్యక్తిని అరెస్ట్ చేశారని.. కానీ, అతడు 2018 తర్వాత తన వద్ద పనిచేయడం లేదని అన్నారు. తాను పదవిలో ఉన్నంత కాలం శ్రీవారి సొమ్ము కాపాడేందుకు ప్రయత్నించానని అన్నారు. శ్రీవాణి పథకం ద్వారా దళారులను నివారించామని వైవీ సుబ్బారెడ్డి అన్నారు.టీటీడీ మాజీ ఛైర్మన్, వైసీపీ సీనియర్ నేత సుబ్బారెడ్డిని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అధికారులు సుదీర్ఘంగా విచారించారు. తిరుమల శ్రీవారికి కల్తీ నెయ్యి సరఫరా చేశారన్న ఆరోపణల కేసులో భాగంగా, ఆయన నివాసంలో దాదాపు 12 గంటల పాటు ప్రశ్నించారు. విచారణ అనంతరం కొన్ని కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్న అధికారులు.. అవసరమైతే మరోసారి విచారణకు హాజరు కావాల్సి ఉంటుందని సుబ్బారెడ్డికి స్పష్టం చేశారు.విచారణ ముగిసిన తర్వాత వైవీ సుబ్బారెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సిట్ అధికారులు అడిగిన అన్ని ప్రశ్నలకు తాను సమాధానం ఇచ్చానని, విచారణకు పూర్తిగా సహకరించానని తెలిపారు. కల్తీ నెయ్యి విషయంలో నిజానిజాలు తేలాలనే ఉద్దేశంతో తానే సుప్రీం కోర్టును ఆశ్రయించానని గుర్తుచేశారు."నాపై అవినీతి ప్రచారం చేయడం దారుణం. కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులు ఉండగా, నెయ్యిలో అవినీతి ఎందుకు చేస్తాను?" అని ఆయన ప్రశ్నించారు. 2024 జూన్‌లో సరఫరా అయిన నాలుగు నెయ్యి ట్యాంకుల్లో జంతువుల కొవ్వు ఉందా? లేక ఇతర నూనెలు కలిపారా? అన్నది తేల్చాలని కోర్టు ఆదేశించిందని వివరించారు. భక్తుల విశ్వాసంతో తానెప్పుడూ ఆడుకోలేదని, బాధ్యతాయుతంగా పనిచేశానని స్పష్టం చేశారు.ఈ కేసులో ప్రచారంలో ఉన్న అప్పన్న అనే వ్యక్తి 2018 నుంచే తన వద్ద పీఏగా పనిచేయడం లేదని సుబ్బారెడ్డి తేల్చిచెప్పారు. ఒకవేళ నెయ్యి సరఫరాదారుల నుంచి అతని ఖాతాలోకి లావాదేవీలు జరిగి ఉంటే, అతనితో పాటు సహకరించిన అధికారులపైనా విచారణ జరపాలని డిమాండ్ చేశారు. అలాగే, 2014 నుంచి జరిగిన నెయ్యి సరఫరాలన్నింటిపైనా విచారణ జరపాలని సిట్‌ను కోరినట్లు వెల్లడించారు.నాబార్డు దన్నుగా నిలుస్తోందని తెలిపారు. నాబార్డు లేకపోతే గ్రామీణ భారతదేశం లేదని అన్నారు. నాబార్డు, భారత్ ఇంటర్నేషనల్ మొబైల్ అసోసియేషన్ సంయుక్తంగా మాదాపూర్‌లోని హైటెక్స్‌లో నిర్వహించిన ఎర్త్ సమ్మిట్‌లో గురువారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. నాబార్డు సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి, వ్యవసాయ, నీటిపారుదల రంగాల అభివృద్ధికి కృషిచేస్తోందని తెలిపారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధునీకరణ, వ్యవసాయ డిజిటలైజేషన్, ఎఫ్‌పీవోలకు సుస్థిర శక్తి ఇవ్వటంలో నాబార్డు పాత్ర కీలకమని ప్రశంసించారు. గ్రామీణ భారతావని అభివృద్ధికి సంస్కరణలు, కొత్త ఆవిష్కరణలతో బాటలు వేయొచ్చని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో స్టార్టప్‌లను ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. వాతావరణ మార్పులకు అనుగుణంగా కొత్త ఆవిష్కరణలు రావాలని పిలుపునిచ్చారు.

## హైదరాబాద్‌లో జగన్ తీరు న్యాయవ్యవస్థను హేళన చేసేలా ఉంది

తీవ్రమైన ఆర్థిక నేరాల్లో ఇప్పటి వరకు కోర్టులకు హాజరుకాకుండా ఆయన డ్రామాలు ఆడారని విమర్శించారు. అక్రమాస్తుల కేసులో జగన్ హైదరాబాద్‌లోని సీబీఐ ప్రత్యేక కోర్టుకు హాజరైన తీరును మంత్రి తీవ్రంగా విమర్శించారు. ఇన్నాళ్లు కోర్టులకు హాజరు కాలేదని గుర్తు చేశారు. 11 సీబీఐ ఛార్జ్‌షీట్లు, 9 ఈడీ ఛార్జ్‌షీట్లలో జగన్ రెడ్డి ఏ1గా ఉన్నారని గుర్తు చేశారు.సుమారు రూ.43 వేల కోట్ల అవినీతిని దర్యాప్తు సంస్థలు నిర్ధారించాయని గుర్తు చేశారు. అలాంటి వ్యక్తి ఈరోజు కోర్టుకు హాజరవుతూ బలప్రదర్శన చేయడం సిగ్గుచేటని అన్నారు. భారీ ఊరేగింపులు, ర్యాలీలతో కోర్టుకు ఎవరైనా హాజరవుతారా? అని ప్రశ్నించారు. అలా చేయడం న్యాయస్థానాలను అవమానించిడమేనని అన్నారు. 'రప్పా రప్పా' అంటూ బ్యానర్లతో ర్యాలీ తీయడం జగన్ నేర మనస్తత్వానికి నిదర్శనమని ధ్వజమెత్తారు.జగన్ వంటి ఆర్థిక నేరస్థుడి వెనుక నడిచేవారు ఇప్పటికైనా ఆలోచించాలని సూచించారు. క్విడ్ ప్రో కో, షెల్ కంపెనీలతో ప్రజల ఆస్తులను జగన్ కొల్లగొట్టారని ఆరోపించారు. తప్పు చేసినవారు ఎప్పటికీ చట్టం నుంచి తప్పించుకోలేరని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.టీడీపీకి అవనిగడ్డ నియోజకవర్గం కంచు కోట లాంటిదని రాష్ట్ర గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారుఅవనిగడ్డ నియోజకవర్గ నియోజకవర్గ స్థాయి కార్తీక వనసమారాధన కార్యక్రమంలో పులిగడ్డ మామిడి తోటలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్రమంత్రి రవీంద్ర మాట్లాడుతూ.. టీడీపీ తరపున ఉద్దండులు గెలుపొందారని గుర్తు చేసుకున్నారు. పార్టీ క్యాడర్ ఈ నియోజకవర్గంలో పటిష్టంగా ఉందని తెలిపారు. కార్యకర్తలు సమన్వయంతో ముందుకు వెళ్తున్నారని, రాష్ట్ర సీఎం చంద్రబాబు నాయుడు ఆలోచనలకు తగినట్లుగా పార్టీ శ్రేణులు పని చేస్తారని తెలిపారు. పార్టీ అధికారంలో లేని సమయంలో సైతం పార్టీని వెన్నంటి ఉన్నారని తెలిపారు. 2024 ఎన్నికల్లో కూటమి విజయానికి టీడీపీ నేతలు, కార్యకర్తలు కృషి చేశారని గుర్తు చేసుకున్నారు.గతంలో టీడీపీ తరపున ఎన్నికల బరిలో నిలిచిన సింహాద్రి సత్యనారాయణరావు, అంబటి బ్రాహ్మణయ్య అఖండ మెజార్టీతో గెలుపొందారని తెలిపారు. బుధవారం అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.300 కోట్లు రైతులకు ఖాతా జమ జరిగిందని, స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ప్రవేశపెట్టినట్లు తెలిపారు. టీడీపీ శ్రేణులు అందరూ కలసి కార్తీక వనసమారాధన నిర్వహిస్తున్న సందర్భంగా అందరికీ అభినందనలు. తెలిపారు. దేశంలోనే టీడీపీ బలమైన శక్తిగా ఎదిగిందని తెలిపారు. రాష్ట్ర సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ సారధ్యంలో ఇటీవల విశాఖలో జరిగిన సీఐఐ సదస్సు భారీగా సక్సెస్ అయిందని, రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి ఇది ఎంతగానో దోహదపడిందని తెలిపారు.ఐక్యంగా స్ట్రాటజీతో, సమన్వయంతో ఉద్యమాలు చేయాలని రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు.తాను బతుకమ్మ, బోనం ఎత్తుకున్నట్లు బీసీ బిల్లు ఎత్తుకున్నానని సాధించే వరకు దించేదే లేదని స్పష్టం చేశారు. గురువారం షాబాద్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీసీ సంఘాల ఆధ్వర్యంలో 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం 40 రోజులుగా నిర్వహిస్తున్న దీక్షకు సంఘీభావం తెలిపారు. అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ.. తాను నాలుగు నెలల కింద బీఆర్ఎస్ ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు మహిళా బిల్లు కోసం ఢిల్లీలో ఉద్యమం చేసినప్పుడే బీసీల కోసం కొట్లాడుతానని మాటిచ్చానని గుర్తుచేశారు. తనను పార్టీ సస్పెండ్ చేసినా తన కమిట్మెంట్ మారలేదని స్పష్టం చేశారు. 15 ఏండ్ల కింద జాగృతి ఆధ్వర్యంలో దీక్ష చేసి అసెంబ్లీలో అంబేద్కర్ విగ్రహం పెట్టించామని, పూలే విగ్రహం పెట్టాలని 2024 జనవరి 6న వినతి పత్రం ఇచ్చామని చెప్పారు.

## రేవంత్ రెడ్డికి రైతుల ఆత్మహత్యాయత్నాలు కనిపించడం లేదా..?

రైతుల భూమి హక్కులు 100 శాతం కాపాడతాం" అని ఎన్నికల ప్రచారంలో అదరగొట్టిన రేవంత్ రెడ్డికి మీ పార్టీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల వద్ద, తహసిల్దార్ కార్యాలయాల వద్ద జరుగుతున్న రైతు ఆత్మహత్యాయత్నాలు కనిపించడం లేదా? అని మాజీ మంత్రి హరీశ్‌రావు సూటిగా ప్రశ్నించారు.అధికారం లోకి వస్తే 3 నెలల్లో భూమి సమస్యలు పరిష్కరిస్తాం అన్న హామీ ఏమైంది రేవంత్ రెడ్డి? అని నిలదీశారు. భూముల రికార్డులు సరిచేస్తాం, రైతుల హక్కులు కాపాడతాం అని చెప్పి మీరు రెండేళు __గా కుంటి సాకులు చెబుతూ రిజిస్ట్రేషన్లు చేయకుండా రైతుల జీవితాలతో ఆడుకుంటున్నారు. రైతు భూమి మీద ఆ రైతుకే హక్కు లేకుండా చేస్తున్న దుర్మార్గ ప్రభుత్వం మీది. ఇది రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ద్రోహం. ఆపదకో, అవసరానికో ఉన్న



భూములు అమ్ము కోలేక.. అధిక వడ్డీకి రుణాలు తీసుకోలేక రైతులు ఆత్మహత్య లకు పాల్పడు తున్నారు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.ప్రజా పాలన దరఖాస్తులు ఏమయ్యాయి? రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు ఏమయ్యాయి? ధరణి పేరు మార్చి తెచ్చిన భూ భారతి ఏమైంది? రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 70 వేల దరఖాస్తులు పెండింగ్‌లో ఉంటే మీ ప్రభుత్వం ఏం చేస్తున్నట్లు? నెలల తరబడి రెవెన్యూ ఆఫీసులు, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా రైతులు, ప్రజల సమస్యలు మాత్రం పరిష్కారమవడం లేదు. ఇప్పటికే మీ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాల వల్ల 700 పైగా అన్నదాతలు ప్రాణాలు కోల్పోయారు. రుణమాఫీ కాక, రైతు భరోసా అందక, పంట బోనస్ ఇవ్వక పోవడంతో రైతులు ఆత్మస్థైర్యం కోల్పోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, రెవెన్యూ శాఖ మేలుకుని, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, రైతు ఆత్మహత్యలు చేసుకోకుండా చూడాలని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## పుట్టపర్తి సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించండి

జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**కర్నూలు, నవంబర్ 22 (శ్రీచక్ర):** పుట్టపర్తి సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు జిల్లాలో ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు.. నవంబర్ 23 వ తేదీన భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి సందర్భంగా ఉత్సవాల నిర్వహణపై శనివారం జిల్లా అధికారులు, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్లు, మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపిడిఓ లు తదితరులతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ 23 వ తేదీన భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి సందర్భంగా రాష్ట్ర స్థాయి కార్యక్రమంగా నిర్వహించాలని ప్రభుత్వం నుండి ఆదేశాలు వచ్చినందున జిల్లాలో, అన్ని మండలాల్లో జయంతి వేడుకలు నిర్వహించాలని ఘనంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. సత్య సాయి బాబా బోధనలు, సేవా తత్వం, మానవత్వపు విలువలు యువతకు ప్రేరణ గా ఉంటాయని, అందువల్ల యువత ఈ కార్యక్రమంలో పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్లు, మండల స్పెషల్ ఆఫీసర్లు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కలెక్టర్ ఆదేశించారు. టెలీ కాన్ఫరెన్స్ లో డి ఆర్ ఓ సి.వెంకట నారాయణమ్మ, సత్యసాయి సేవా సమితి కర్నూలు కన్వీనర్ అశోక్ కుమార్,జిల్లా, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు ..

## స్వర్ణరథంపై శ్రీ మహాలక్ష్మి కటాక్షం



**తిరుపతి, నవంబరు 22(శ్రీచక్ర):** తిరుచానూరు శ్రీ పద్మావతీ అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో ఆరో రోజైన శనివారం సాయంత్రం అమ్మవారు స్వర్ణరథంపై భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం 4.20 గంటల నుండి ఆలయ మాడ వీధుల్లో ఈ ఉత్సవం జరిగింది.కాంతులీనుతున్న స్వర్ణ రథంపై శ్రీ పద్మావతి అమ్మవారు విశేష స్వర్ణ, వజ్రాభరణాలను ధరించి భక్తులకు కనువిందు చేశారు. పెద్దసంఖ్యలో మహిళలు పాల్గొని స్వర్ణరథాన్ని లాగారు.ఈ కార్యక్రమంలో జేఈవో వి.వీరబ్రహ్మం,ఆలయ డెప్యూటీ ఈవో హరేంద్రనాథ్,ఎస్ ఇ- 3 జగదీశ్వర్ రెడ్డి,అర్చకులు,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గుంతను పూడ్చండో మహాప్రభో మొరపెట్టుకుంటున్న ప్రజలు



**మార్కాపురం నవంబర్ 22 శ్రీ చక్ర:** మార్కాపురం మండలం ఇడుపూరు సమీపంలో అనగా తంగిరాలపల్లె వైపుకు వెళ్లే రోడ్డు ఉప్పు వాగు పై మొన్న వచ్చిన తుఫాను కారణంగా నీరు విపరీతంగా పొంగి ఆర్ అండ్ బి రోడ్డు గుంత పడింది ఈ దారిలోప్రతి నిత్యం ఆటోలు, ఉపాధ్యాయుల బండ్లు, ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకులు, అనేకమంది ప్రజలు ప్రతినిత్యం ప్రయాణం చేస్తూ ఉంటారు తుఫాను ప్రభావం తగ్గిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రము లో వుండే రోడ్లు మరియు గ్రామీణ ప్రాంతాలలో ఉండే రోడ్లు పాడైపోయిన వాటిని మరమ్మత్తులు చేయమని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఆదేశించినప్పటికీ ఆర్ అండ్ బి అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని ప్రయాణికులు, ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకులు అనుకుంటున్నారు దరిమడుగు గ్రామం నుండి తమ్మడపల్లె వెళ్లే అడ్డరోడ్డు వరకు రోడ్ల మీద అనేక గుంతలుగా ఉండి ప్రయాణికులు ఆ రోడ్డు మీద పోవడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారు కావున ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు రోడ్లమీద గుంతలను పూడ్చి రోడ్లకు మరమ్మత్తులు చేయవలసినదిగా ప్రయాణికులు, ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకులు ఆటోలు నడిపే డ్రైవర్లు కోరుకుంటున్నారు

## బాలుర ఉన్నత పాఠశాల, నందు నవంబర్ నెల పాఠశాల సముదాయ సమావేశం.





**మార్కాపురం నవంబర్ 22 శ్రీ చక్ర:** మార్కాపురం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల వేదికగా మండల పరిధిలోని ప్రభుత్వ ఆధీనంలో ఉన్నటువంటి వివిధ పాఠశాలల ఉపాధ్యాయులకు ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు శనివారం మధ్యాహ్నం ఒంటిగంట నుండి కాంప్లెక్స్ సముదాయ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షత వహించగా..నోడల్ అధికారిగా మండల విద్యాశాఖ అధికారి రాందాస్ నాయక్ మరియు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సబ్జెక్టు ఉపాధ్యాయులు మరియు ఎస్జీటీలు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రగతి, పదవ తరగతి విద్యార్థులకు 100 రోజుల ప్రణాళిక మరియు డిసెంబర్ నెలలో జరగబోవు మెగా పి.టి.యం గురించి చర్చించారు.. ఎస్ సి ఇ ఆర్ టి వారు విడుదల చేసిన టైం టేబుల్ ప్రకారం సబ్జెక్టు వారీగా సముదాయ సమావేశాలు నిర్వహించటం జరిగిందని నోడల్ అధికారి రాందాస్ నాయక్ తెలియజేశారు...ఈ సమావేశాల ద్వారా ఉపాధ్యాయులు మెలుకువలతో కూడిన విద్యాబోధన చేసి విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అందించాలని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి కోరారు.

## మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ ను కలసిన డాక్టర్ ఏలూరి.




**మార్కాపురం,నవంబర్ 22: శ్రీ చక్ర:** మార్కాపురం హైదరాబాద్‌లో మధ్యప్రదేశ్ ప్రభుత్వంనిర్వహించిన 'ఇన్వెస్ట్ మధ్యప్రదేశ్'పారిశ్రామిక సదస్సులో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్యాదవ్పాల్గొనిదేశవ్యాప్తంగా ఉన్న పారిశ్రామికవేత్తలతో పెట్టుబడుల అవకాశాలపై చర్చించారు.ఫార్మా %డ% బయోటెక్ రంగాలపై ప్రత్యేక రౌండ్ టేబుల్ సమావేశంలోబీడీఎమ్ఏఐ నేషనల్ జాయింట్ సెక్రటరీ డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా పెట్టుబడుల అవకాశాల గురించి చర్చించారు.

## మారంరెడ్డి.శ్రీధర్ రెడ్డి ని పరామర్శించిన ఎమ్మెల్యే పాశం.సునీల్ కుమార్





**కోట నవంబర్ 22 (శ్రీ చక్ర):** కోట మండలం విద్యానగర్ లో నివాసం ఉంటున్న సీనియర్ టీడీపీ నాయకులు దొరువుకట్ట గ్రామానికి చెందిన మారంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఇటీవలన అనారోగ్యంతో శస్త్ర చికిత్స చేసుకుని ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న నేపథ్యంలో శనివారం గూడూరు ఎమ్మెల్యే పాశం.సునీల్ కుమార్ పరామర్శించడం జరిగింది. ఎమ్మెల్యే తో పాటు తిరుపతి పార్లమెంట్ మైనార్టీ నాయకులు షేక్.జలీల్ అహ్మద్,వెంకన్నపాలెం పంచాయతీ సర్పంచ్ కోకర్ల.మధు యాదవ్ లు ఉన్నారు.

# మంత్రాలయంలో వైసీపీ పార్టీని భూస్థాపితం చేసే ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ

రానున్న స్థానిక సంస్థ ఎన్నికలకు బీజేపీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలి

భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు అన్ని విధాలా అండగా ఉంటా

20 రాష్ట్రాల్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎన్డీయే ప్రభుత్వం ప్రాతినిధ్యం వహిస్తుంది

150వ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి







**మంత్రాలయం నవంబర్ 22,(శ్రీచక్ర) :** మంత్రాలయం నియోజకవర్గంలోని వైయస్సార్సీపి పార్టీని భూస్థాపితం చేసే ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి పేర్కొన్నారు. శనివారం మంత్రాలయం మండల పరిధిలోని కల్లుదేవకుంట గ్రామ సమీపంలోని బీఆర్ బీ ఫాం హౌస్ లో హైకోర్టు సీనియర్ న్యాయవాది , ఐకృత పాదయాత్ర రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పురుషోత్తం రెడ్డి అధ్యక్షతన జరిగిన 150వ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఆశమాస పార్టీ కాదని దేశంలోనే అతి పెద్ద పార్టీ గా అవతరించిందన్నారు. మొన్న బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో 200 సీట్లు తో భారీ విజయం సాధించి అక్కడ కూడా ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఘనత భారతీయ జనతా పార్టీదే అన్నారు. నరేంద్ర మోడీ ఆశయాలు భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు మంత్రాలయంలో అమలయ్యే విధంగా చూడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. గత ఎన్నికల్లో ఆదోని నియోజకవర్గం ఎమ్మెల్యే టికెట్ బిజెపి పార్టీకి వచ్చిందని కొంతమంది మేము లక్షల మెజార్టీతో గెలుస్తామని కొందరు సంబరాలు చేసుకున్నారని , కాని ఆదోని ,చుట్టుపక్కల ప్రజలు , బీజేపీ నాయకులు కార్యకర్తలు ఏకతాటిపైకి వచ్చి ఆదోని బిజెపి ఎమ్మెల్యేగా నన్ను 20వేల పైచికలతో ప్రజలు , కూటమి నాయకులు అఖండ విజయాన్ని అందించారన్నారు. గత ఎన్నికల్లో మంత్రాలయం లో వైఎస్సార్ సీపీ అభ్యర్థి ని చిత్తుచిత్తుగా ఓడించడం పోయి ఎమ్మెల్యే ను గెలిపించి గెలిపించడం అవమానంగా ఉందన్నారు. ప్రతి గ్రామంలో రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో సర్పంచ్ లుగా , ఎంపీటీసీలు, జడ్పీటీసీలుగా ,పోటి చేసేందుకు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు . భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. మంత్రాలయంలో వైయస్సార్సీపి పార్టీని భూస్థాపితం చేసే సమయం దగ్గర్లోనే ఉందన్నారు. అనంతరం సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అంతకుముందు బిఆర్బీ ఫామ్ హౌస్ నుంచి విద్యుత్ సబ్స్టేషన్ మీదుగా భారత్ మాతాకీ జై అంటూ ర్యాలీ నిర్వహించి , బస్టాండ్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి , రాఘవేంద్ర కూడలిలో ఉన్న రాఘవేంద్ర స్వామి విగ్రహాలకు పూలమాలలు వేశారు. అనంతరం హైకోర్టు సీనియర్ న్యాయవాది పురుషోత్తం రెడ్డి సభ వేదికపై ఉన్న నాయకులు శాలువ కప్పి , పూలమాలలు వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కర్నూలు జిల్లా అధ్యక్షులు అక్కమ్మ తోట రామకృష్ణ ,మంత్రాలయం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బి లక్ష్మన్న, కోడుమూరు మాజీ ఎమ్మెల్యే మురళీకృష్ణ, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ మురళి నాయుడు, బిజెపి రాష్ట్ర సెక్రెటరీ గీతా మాధురి, సీనియర్ నాయకులు విట్టా రమేష్, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సునీల్ రెడ్డి, బిజెపి నాయకులు సోమశేఖర్ రెడ్డి, దయాసాగర్, దేశాయ్ గుర్రాజ్ ,నాలుగు మండలాల బీజేపీ, బీజేవైఎం ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రాపర్టీ కేసులు చేధించి రికవరీలు చేయాలి










రోడ్డు ప్రమాదాలు , సైబర్ నేరాలు తగ్గించడమే లక్ష్యంగా పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి

జిల్లా పోలీసు అధికారుల నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

**కర్నూలు, నవంబర్ 22 (శ్రీచక్ర):** ప్రాపర్టీ కేసులు చేధించి , రికవరీల శాతాలను బాగా పెంచాలని జిల్లాలోని పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. ఈ సంధర్బంగా శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైల తో నేర సమీక్షా సమావేశం నిర్వహించి పోలీసు అధికారులతో మాట్లాడారు. రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు తగ్గించడమే లక్ష్యంగా కర్నూలు, పత్తికొండ, ఆదోని, ఎమ్మిగనూరు సబ్ డివిజన్ లలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిధులలో రోడ్డు ప్రమాదాల నివారణ కు పెద్ద ఎత్తున ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. రోడ్డు ప్రమాదాలు రాత్రి వేళలో ఎక్కువ జరుగుతున్నాయన్నారు. గుంతలు, మలుపులు ఉన్నచోట రోడ్డు ప్రమాదాలు జరగవచ్చు అనే ప్రాంతాలను గుర్తించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా రోడ్లకు తగిన మరమ్మతులు చేయించాలన్నారు. ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించే ఓవర్ లోడింగ్ వాహనాలను వెంటనే నిలిపి వేయాలన్నారు. మద్యం తాగి వాహనం నడుపరాదని, సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయరాదని, ట్రిపుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, అతివేగం , హెల్మెట్ లేకుండా ప్రయాణించరాదని ప్రజలకు కౌన్సిలింగ్ చేయాలన్నారు. మర్డర్ ల కంటే రోడ్డు ప్రమాదాలలోనే మరణాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. రోడ్డు ప్రమాదాలు తగ్గించగలిగితే ఎంతో మంది కుటుంబాలు బాగు పడతాయన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ ల పై స్పెషల్ డ్రైవ్ చేపట్టి గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. సిసిఎస్ పోలీసులు కర్నూలు నాల్గవ పట్టణ పోలీసుస్టేషన్ , కర్నూలు మూడవ పట్టణ పోలీసు స్టేషన్ లలో పెండింగ్ లో ఉన్న ప్రాపర్టీ కేసులను చేధించాలన్నారు. క్రైమ్ పార్టీ పోలీసులు కూడా బాగా పని చేయాలన్నారు. ఆదివారం పోలీసుస్టేషన్ లలో రౌడీ షీటర్లను బాగా కౌన్సిలింగ్ చేయాలన్నారు. వయస్సు పై బడిన కొందరు రౌడీ షీటర్లు, రౌడీషీట్ లను తొలగించాలని జిల్లా ఎస్పీ గారికి విన్నవించడం జరిగిందన్నారు. రేపు భారత్ బంద్ ప్రకటించిన సంధర్బంగా పోలీసులు విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఫేక్ ఎన్ కౌంటర్ పై కర్నూలు కలెక్టరేట్ దగ్గర ర్యాలీలో పాల్గొన్న వారి యొక్క పూర్తి వివరాలను సేకరించాలని అడిషనల్ ఎస్పీకి సూచించారు. సచివాలయం మహిళా పోలీసులను బందోబస్తు మినహా, స్టేషన్ రికార్డు విధులకు, రిసెప్సన్, అవగాహన కార్యక్రమాలకు వినియోగించాలన్నారు. కోర్టులో ఉన్న పెండింగ్ కేసులను త్వరగా ట్రయల్ కు వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. నేర నివారణే లక్ష్యంగా విజిబుల్ పోలీసింగ్ బాగా చేయాలన్నారు. గత నెలలో వివిధ కేసులలో ప్రతిభ కనబరచిన పోలీసు అధికారులు, పోలీసు సిబ్బందికి జిల్లా ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ నేర సమీక్ష వేశంలో అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష్ణమోహన్, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, డిఎస్పీలు బాబు ప్రసాద్ , వెంకట్రామయ్య , హేమలత, భార్గవి , సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# నగరాభివృద్ధికి ప్రజల సహకారం కీలకం

పశువులను బహిరంగ ప్రదేశాల్లో వదిలితే చర్యలు

ఖాళీ స్థలాలను శుభ్రం ఉంచుకోని యజమానులపై చర్యలు

రెస్టారెంట్ మిగిలిన ఆహారం బహిరంగ ప్రదేశాల్లో పారవేయొద్దు

ప్రతి పౌరుడు పురమిత్ర యాప్ డౌన్లోడ్ చేసుకోవాలి

నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



**కర్నూలు, నవంబర్ 22 (శ్రీచక్ర):** నగరాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రతి పౌరుడి సహకారం అత్యంత కీలకమని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. శనివారం నగరపాలక కార్యాలయంలో అన్ని విభాగాల అధికారులతో సమావేశం నిర్వహించారు. రహదారులపై పశువుల సంచారాన్ని నియంత్రించడం, ఖాళీ స్థలాలను చెత్తతో అపరిశుభ్రంగా ఉంచిన యజమానులపై చర్యలు తీసుకోవడం, హోటళ్లలో మిగిలిన ఆహారాన్ని బహిరంగ ప్రదేశాల్లో పారవేయడాన్ని అరికట్టడం, పురమిత్ర యాప్ వినియోగాన్ని ప్రతి కుటుంబానికి విస్తరించే అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నగర పరిశుభ్రత, రహదారి భద్రత, ఆరోగ్య పరిరక్షణలో ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతగా వ్యవహరించాలని కమిషనర్ సూచించారు. పశువులను రహదారులపై వదిలితే గోశాలకు తరలించి, వారంలోపు జరిమానా చెల్లించి తీసుకోకపోతే యాజమాన్య హక్కులు రద్దవుతాయని స్పష్టం చేశారు. ఖాళీ స్థలాలను మూడు రోజుల్లో యజమానులు స్వచ్ఛంగా శుభ్రం చేసుకోకపోతే నోటీసులు జారీ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. హోటళ్లు, రెస్టారెంట్లు మిగిలిన ఆహారాన్ని బహిరంగ ప్రాంగణాల్లో పారవేయడం వల్ల పరిసరాల పరిశుభ్రత దెబ్బతిని స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని, రహదారులు లేదా డ్రైనేజీ కాలువల్లో ఆహారం పారవేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 119 రకాల నగరపాలక సేవలను సులభంగా అందుకునేందుకు ప్రతి కుటుంబం పురమిత్ర యాప్ తప్పనిసరిగా డౌన్లోడ్ చేసుకుని సమస్యలను వెంటనే తెలియజేయాలని కోరారు. నగర రూపురేఖలను మార్చేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని కమిషనర్ పిలుపునిచ్చారు. అదనపు కమిషనర్ ఆర్.జి.వి.కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, కార్యదర్శి నాగరాజు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగశివ ప్రసాద్, ఇంచార్జ్ ఎస్.ఈ. శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, ఆర్ఓలు జునైద్, స్వర్ణలత, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, తదితరులు పాల్గొన్నారు.

# అవినీతికి పాల్పడిన కేజీబీవీ ప్రిన్సిపాల్ రుక్సానా పర్వీన్ ను వెంటనే సస్పెండ్ చేయాలి,



**ఎమ్మిగనూర్, నవంబర్, 22( శ్రీ చక్ర ):-** పెద్దకడుబూరు మండలంలోని కేజీబీవీ ప్రిన్సిపాల్ రుక్సానను బదిలీలో భాగముగా వెంటనే రిలీవ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్ఫర్ లో భాగంగా పెద్దకడబూరు మండలానికి కేజీబీవీకి వచ్చిన జ్యోతి ప్రిన్సిపాల్ కు వెంటనే బాధ్యతలను అప్పగించాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. పెద్దకడబూరు కస్తూర్బా గాంధీ పాఠశాలకు ఇటీవల మద్దికేర కేజీబీవీ పాఠశాల నుండి ట్రాన్స్ఫర్ అయి వచ్చిన ప్రిన్సిపల్ జ్యోతి కి వెంటనే బాధ్యతలు అప్పగించకుండా, అవినీతి కి పాల్పడిన రుక్సానా పర్వీన్ ను వెంటనే రిలీవ్ అయ్యే విధంగా చర్యలు తీసుకొని,బాధ్యతలను జ్యోతికి అప్పగించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారులను విద్యార్థి సంఘాల నాయకులు కోరారు. అలాగే జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశాలను కూడా బదిలీ కాకుండా బేఖాతరు చేసి అవినీతి అక్రమాలకు పాల్పడిన రుక్సానా పర్వీన్ ను వెంటనే సస్పెండ్ చేయాలని శనివారం పెద్దకడబూరు గ్రామంలో కెజిబివి పాఠశాల ముందు విద్యార్థులు,విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థి సంఘాలు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా టిఎన్ఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల నాయకులు బొగ్గుల సుధాకర్, సందీప్ మాట్లాడుతూ అవినీతికి పాల్పడీ గతంలో రెండు సార్లు సస్పెండ్ అయిన కేజీబీవీ ప్రిన్సిపల్ రుక్సానా పర్వీన్ ను వెంటనే విధుల నుండి తొలగించాలని జిల్లా విద్యాశాఖ అధికారులను విద్యార్థి సంఘాల నాయకులు కోరడమైనది. కేజీబీవీ ప్రిన్సిపాల్ ఇక్కడే విధులు నిర్వహిస్తూ అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటు విద్యార్థులకు నాణ్యమైన విద్య,భోజనం అందించక,సకలములో విధులకు హాజరు కాకుండా, విద్యార్థులకు సరైన సౌకర్యాలు కల్పించకుండా అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రిన్సిపల్ రుక్సానా పర్వీన్ ను వెంటనే రిలీవ్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.బదిలీ అయినా కూడా రిలీవ్ కాకుండా వున్న రుక్సానా పర్వీన్ ను వెంటనే సస్పెండ్ చేయకుండా కాలయాపన చేస్తున్న ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు, డిఇఓ కాలయాపన చేస్తే సహించబోమని విద్యార్థి సంఘాలన్నీ కలిసి డీఈఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు,నరసప్ప, రాజు, తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి...,

పిలుపునిచ్చిన బహుజన ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు మీజూరు.మాధవ్...



**కోట నవంబర్ 22 (శ్రీ చక్ర):** కోట పట్టణంలో నవంబర్ 23వ తేది సాయంత్రం జరగబోయే భారత రాజ్యాంగ దినోత్సవ రాష్ట్ర స్థాయి భారీ బహిరంగ సభకు బహుజనులు స్వచ్ఛందంగా తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని బహుజన ఐక్యవేదిక,మాల ఉద్యోగుల జేఏసీ సభ్యులు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా కోటలో శనివారం నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో బహుజన ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు మీజూరు మాధవ్,బహుజన ఐక్యవేదిక నాయకులు దాసరి. సుందరం,బహుజన ఐక్యవేదిక ప్రధాన లీగల్ అడ్వైజర్ దాసరి అశోక్ కాంబ్లె అడ్వకేట్ లు మాట్లాడుతూ కోట గ్రామం పంచాయతీ ఆఫీస్ ఎదురుగా ఉన్న ప్రాంగణంలో నవంబర్ 23వ తేదీ ఆదివారం 3 గంటలకు జరగబోయే భారత రాజ్యాంగ దినోత్సవ రాష్ట్రస్థాయి భారీ బహిరంగ సభకు బహుజనులు దళితులు,మాలలు అందరూ స్వచ్ఛందంగా వేలాదిగా తరలివచ్చి సభను విజయవంతం చేసి బహుజనుల సత్తా దేశానికి చాటి చెప్పాలని ఈ సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర కార్మిక గనుల శాఖ మాత్యులు గడ్డం.వివేక్ వెంకటస్వామి,మాజీ ఐఏఎస్ అధికారి విజయ్ కుమార్, రాష్ట్ర మాల ఉద్యోగ సంక్షేమ సంఘం అధ్యక్షులు తుల్లి బుల్లి. అశోక్ బాబు,కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్,రాష్ట్ర మాల గజిటెడ్ ఉద్యోగస్తుల ప్రధాన కార్యదర్శి వెంట్రపాటి శ్రీనివాసరావు,బహుజన ఐక్యవేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు దాసరి సుందరం,రాజ్యాంగ రక్షకదళ్ వ్యవస్థాపక అధ్యక్షులు రచయిత కవి వక్త గాయకులు రేంజర్ల రాజేష్ లు విచ్చేస్తున్నారని ఈ సందర్భంగా వారు తెలిపారు.

# నాసా స్పేస్ ప్రాజెక్టుకు శ్రీ చైతన్య విద్యార్థులు ఎంపిక

ప్రతి విద్యార్థి వ్యక్తిగతంగా సృజనాత్మకతను పెంపొందించుకోవాలి..,

మాట్లాడుతున్న శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం ఎన్.శ్రీకాంత్..,



**కోట నవంబర్ 22 (శ్రీ చక్ర):** కోట మండలంలోని శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు నాసా స్పేస్ ప్రాజెక్టుకు 27 మంది విద్యార్థులు ఎంపికయ్యారని శ్రీ చైతన్య సంస్థల ఏజీఎం ఎన్.శ్రీకాంత్ తెలిపారు.ఈ సందర్భంగా శనివారం శ్రీ చైతన్య పాఠశాల ఏజీఎం ఎన్.శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి సృజనాత్మకతను పెంపొందించుకోవాలని అన్నారు. కోటలోని శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ గోను.చిరంజీవి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విద్యార్థుల అభినందన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక మండల విద్యాశాఖ అధికారి ధారా.మస్తానయ్య హాజరయ్యారు. అనంతరం నాసా స్పేస్ ప్రాజెక్టులో ఎంపికైన విద్యార్థులకు నాసా కిడ్స్ అందజేయడం జరిగింది. విద్యార్థులు తయారుచేసిన సైన్స్ ప్రాజెక్టులను ఏరోనాటికల్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ సంస్థ కు పంపడం జరుగుతుందని ఎంఈఓ ధారా. మస్తానయ్య తెలిపారు.ఈ ప్రాజెక్టులో ఎంపికైన విజేతలకు అమెరికాలో జరిగే అంతర్జాతీయ శాస్త్రవేత్తల సదస్సులో పాల్గొని నగదు బహుమతులను గెలుచుకునే అవకాశం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాల ఆర్ఐ శ్రీనివాసులు,ప్రిన్సిపాల్ గోను. చిరంజీవి,డీన్ శివయ్య,జోనల్ పి ఈ టీ ఠాగూర్ బాబు,ప్రైమరీ ఇన్చార్జ్ హరిత,ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ వినీల,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నూతన కోర్టు భవనములను ప్రారంభించిన హైకోర్టు న్యాయమూర్తిలు



**మార్కాపురం నవంబర్ 22 శ్రీ చక్ర:** మార్కాపురం కోర్టు భవనముల సముదాయము యందు నూతనంగా నిర్మించిన జిల్లా కోర్టు బిల్డింగ్ ఓపెనింగ్ కు వచ్చేసిన గౌరవ హైకోర్టు జడ్జీలు శ్రీ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు , శ్రీ రామకృష్ణ ప్రసాద్ మరియు శ్రీ లక్ష్మణ్ రావు గార్ల తో పాటు విచ్చేసిన ప్రకాశం జిల్లా కలెక్టర్ రాజా బాబు గారినీ నేను సన్మానిస్తున్న దృశ్యం చిత్రం లో ప్రకాశం జిల్లా ప్రధాన జడ్జి %ంవ్% భారతి గారూ, 7 ఆడిషనల్ జిల్లా జడ్జి శ్రీ రాజా వెంకటాద్రి గారు మరియు మార్కాపురం బార్ అసోసియేషన్ ప్రసిడెంట్ సయ్యద్ అలీ జహీర్

# అమెజాన్‌లో రికార్డు స్థాయిలో లేఆఫ్స్.. 40 శాతం టెకీల కోత..!




ప్రముఖ ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ గత నెలలో భారీగా లేఆఫ్స్ ( % ా ఖ ఎ శీ ట ట ం % ) ప్రకటించిన విషయం తెలిసిందే. దాదాపు 14,000 మందిని తొలగిస్తున్నట్లు ప్రకటించింది. ఈ లేఆఫ్స్ ప్రభావం సంస్థలోని దాదాపు అన్ని విభాగాలపై పడింది. క్లౌడ్ సర్వీసెస్, డివైజెస్, రిటెయిల్, అడ్వర్టైజింగ్, గ్రాసరీస్ విభాగాల్లోని ఉద్యోగులు ప్రభావితమయ్యారు. అయితే, ఈ లేఆఫ్స్‌కు సంబంధించిన కీలక వివరాలు తాజాగా వెలుగులోకి వచ్చాయి. ఆ కోతల్లో అత్యధికంగా నష్టపోయింది సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లేనని తాజా నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. అమెరికాలోని న్యూయార్క్, కాలిఫోర్నియా, న్యూజెర్సీ, వాషింగ్టన్ రాష్ట్రాల్లోని వర్కర్ అడ్జస్ట్‌మెంట్ అండ్ రీట్రైనింగ్ నోటిఫికేషన్ (%జౌా=చీ%) ఫైలింగ్స్ ప్రకారం.. ఆ రాష్ట్రాల్లో తొలగించిన 4,700 ఉద్యోగాల్లో దాదాపు 40 శాతం (1,800) ఇంజనీరింగ్ రోల్స్ (%వఅస్త్రఱఅవవతీఱఅస్త్ర జూశీంఱశీఅం%)కు చెందినవే. ముఖ్యంగా మిడ్-లెవల్ సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ ఇంజనీర్లు ఎక్కువగా ప్రభావితమయ్యారు. ఉద్యోగుల తొలగింపుకు ఏఐ కారణం కాదని సంస్థ తెలిపింది. మరోవైపు వచ్చే ఏడాది జనవరిలో మరో రౌండ్ లేఆఫ్స్ ఉండే అవకాశం ఉందని నివేదికలు వెల్లడిస్తున్నాయి. దీంతో ఉద్యోగుల్లో లేఆఫ్స్ గుబులు మొదలైంది. ఏ క్షణాన ఎలాంటి వార్త వినాల్సి వస్తుందోనని ఆందోళన చెందుతున్నారు.

# తెలుగు కవిత్వంలో ఓ వజ్రపు తునక




వాన వెలిశాక మట్టి వాసన, ఆరుద్ర పురుగుల సర్కస్ ఫీట్లు, పిచ్చుకల మట్టి స్నానాలు, వెన్నెల్లో ఆడిన ఆటలు, ఎండకాలం బావుల్లో ఈతలు ఈనాడేవి? మన చిన్నతనం మనకు చిన్నతనం కాదు. బాల్యం మళ్లీ రమ్మంటే వస్తుందా? 'అనుభూతులను పోగొట్టుకున్న గుండె ఎడారి. అనుభూతులను పదిలపరచుకున్న గుండె సతత హరితారణ్యం'. ఇటువంటి మధురమైన భావాల సుమమాల డాక్టర్ నలిమెల భాస్కర్ 'సుద్దముక్క'. ఈ పుస్తకంలో శ్రామిక జనజీవన చిత్రణం ఆర్ద్రంగా ఉంటుంది. శ్రామికుల రుణం తీర్చుకోవాలనిపించేలా చేస్తుంది. తమ బతుకులను బండలకేసి బాదుకుంటూ మన బట్టలను గట్టున ఆరేస్తారు రజకులు. మన బట్టలను పిండి వాళ్లు తోలు బొమ్మలవుతారు. వాళ్లుతికిన దుస్తులతో మనం మన లోపలి ముఖాన్నీ, మురికినీ చాటు చేసుకొని రోజూ నాగరికులమవుతాం. ఎవరి బట్టలను వారికి, తప్పిపోకుండా అందించే అమోఘమైన జ్ఞాపకశక్తి వారిది. 'సమాజ కల్మషాన్ని కడిగివేయడానికి/ కంకణధారులైన వ్యక్తులు సంస్కర్తలైనప్పుడు/ తరతరాలుగా మైలబట్టల్ని/ మల్లెపూలు ఉల్లిపొరలూ చేసేందుకు/ కటి బద్ధులైన వీళ్ళూ సంస్కర్తలే'. ఇలాంటివన్నీ ఒక ఎత్తు అయితే.. ఉపాధ్యాయుని గురించి, సుద్దముక్క గురించి రాసిన ఆరు కవితలు మరొకెత్తు. ఆ ఆరు కవితలలో ఉపాధ్యాయున్ని ప్రపంచాన అగ్రభాగాన నిలిపారు నలిమెల. అధ్యాపకునికి అక్షరాభిషేకం చేశారు. 'అతడు కాలుమోపడం తోటే అణువణువూ అక్షరమవుతుంది/ అతని మాటల రెక్కల మీద/ పిల్లలు అత్యంత సురక్షితంగా/ జ్ఞాన విహాయసంలో విహరించి వస్తారు' అని ఉపాధ్యాయుడి ఔన్నత్యాన్నీ, 'క్లాసులో ప్రవేశిస్తున్న ప్రతిసారీ/ అతని కుడిచేతికి ఆరో వేలు/ అదనంగా మొలుస్తుంది/ అది కచ్చితంగా జ్ఞానం ఘనీభవించిన తెల్లని సుద్దముక్కే' అని చాక్‌పీస్ ప్రాధాన్యాన్ని వెల్లడిస్తారు. సుద్దముక్క సూర్యగోళం నుంచి కోసుకొచ్చిన రశ్మి శకలం. చందమామ నుంచి తీసుకొచ్చిన వెన్నెలగడ్డ అన్నప్పుడు భాస్కర్ కవిత్వం తారస్థాయికి చేరుతుంది. సౌందర్యోపేతం అవుతుంది. చాక్‌పీస్ విద్యార్థులకు 'సమస్తమైన దిక్కులను నిర్దేశించగల చుక్కాని/ తరగతికి వెళ్లే ఉపాధ్యాయునికి ఊపిరి గుళిక/ ఉపన్యాసకులకు ఊతకర్ర'. భాస్కర్ దృష్టిలో ఈ భూమండలం మీద ఏకైక లోకైక దర్శనీయ స్థలం 'బడి'. 'సుద్దముక్క' తెలుగు కవిత్వంలో ఓ వజ్రపు తునక. ఇందులో అడుగడుగునా కవిత్వం, అణువణువునా నవత్వం, ప్రతివాక్యం ఆస్వాదయోగ్యం, అనుభవైకవేద్యం.

# ఏది తల్లీ గట్లుంటది నాటి సాహిత్యం

## ఏదీ ఎక్కడా కానరావేం మన దగ్గరనే కాదు



పొరుగునే అని కూడా కాదు, మొత్తం ప్రపంచవ్యాప్తంగా కూడా ఆ ఉధృతి తగ్గింది. వ్యక్తిగత వ్యవహారాలకే పరిమితమవుతున్న కవిత్వమే తప్ప సామాజిక పట్టింపు ఎక్కడా కానరాదేం. ముఖ్యంగా మహిళలు రాసే కవిత్వం ప్రేమ రాహిత్యం, వ్యక్తిగత వైఫల్యాలపై వస్తున్నాయే తప్ప సామాజిక, సామూహిక వైఫల్యాలపై ఎందుకు నిరసన కవిత్వం రావడం లేదు. ఆనాటి ఆవేశం నేడు ఎక్కడా కానరావడం లేదేం? ఆనాడు వచ్చిన ఫెమినిస్ట్ కవిత్వం నేడు ఎందుకు రావడం లేదు? ఆనాటి ఫెమినిస్ట్‌లు తమ తర్వాత తరానికి ఆ ఆయుధాలను ఇవ్వలేకపోవడమా లేక ఈనాటి కవయిత్రులు ఆ తరాన్ని అందుకోలేకపోవడమా అసలు కారణమేంటి? ఒకరిద్దరు మినహా మిగిలిన కవయిత్రులంతా తమ కవిత్వాన్ని వ్యక్తిగతానికే పరిమితం చేస్తున్నారు. ఆ రోజులతో పోలిస్తే నేడు కవిత్వ ప్రకటనలకు అనేకానేక వేదికలున్నాయి. ముఖ్యంగా సోషల్ మీడియాలో కవిత్వం ఏరులై పారుతున్నది. నిజానికి పత్రికలు కవిత్వానికి ఇస్తున్న స్పేస్ చాలా అంటే చాలా తగ్గిపోయింది. కొన్ని పత్రికలైతే అసలు సాహిత్యం ఓ ఆలంబన అనే విషయాన్నే వదిలేసి ఏండ్లు గడిచిపోయాయి. మిగిలిన సామాజిక మాధ్యమాల్లో కూడా సామాజిక అంశాలపై కవిత్వం రాస్తున్న వారు పెద్దగా కానరావడం లేదు. 80, 90వ దశకాల్లో మహిళలు రాసిన కవిత్వం చదివి చాలామంది ప్రేరణ పొందారు. ఆ కవిత్వాల ద్వారానే కొన్ని ఉద్యమాలు వచ్చాయంటే అతిశయోక్తి కాదు. ముఖ్యంగా నీలిమేఘాలు కవిత్వ సంపుటి తీసుకొచ్చిన తుఫాను.. అలాంటి ఇలాంటి తుఫాను కాదు. అంతవరకూ వ్యక్తులుగా ఉన్న కవయిత్రులంతా ఆ నీలిమేఘాలు అనంతరం సామూహికం అయ్యారు. అందులో ఒక్కో కవితా ఒక్కో తూటాలా మహిళలను కదిలించింది. పురుషులైతే ఇలా ఉన్నామా ఇలా బతుకుతున్నామా? అని తమని తాము ప్రశ్నించుకునే పరిస్థితి వచ్చింది. అప్పటికింకా చదువు, సంధ్యల్లో గడుపుతున్న నాలాంటి వాళ్లకు నీలిమేఘాలు ఓ సంచలన, సంభ్రమాశ్చర్య కవిత్వ సంపుటి. ఆ సమయంలో ఓల్గా, విమల, జయప్రభ, ఘంటశాల నిర్మల, మందరపు హైమవతి, కొండేపూడి నిర్మల వంటి వారి కవిత్వం చదివి ఉప్పొంగిపోయిన సందర్భాలు ఎన్నో ఎన్నెన్నో. ఆ కవయిత్రుల్లో కొందరు పూర్తిగా కవిత్వానికి దూరమయ్యారు. మిగిలినవారు రాస్తున్నా ఆ నాటి వాడి, వేడి ఎందుకు తగ్గిందో? మహిళలందరూ.. 'ఎవరి బతుకులు వారివే. మనకెందుకు ఇదంతా' అనే ఓ నిర్లిప్త వాతావరణంలోకి వెళ్లిపోయారా? సామూహికంగా మారి ఓ ఉద్యమ స్థాయిలో కవిత్వాన్ని పండించినవారంతా ఇప్పుడు ఒక్కరుగానే మిగిలిపోతున్నారా? అప్పట్లో స్త్రీకి ఆర్థిక స్వాతంత్ర్యం లేదు. దానికి తోడు సమాజంలో ఓ చిన్నచూపు. కానీ, నేడు పరిస్థితులు కొంత మారాయి. ముఖ్యంగా దేశంలో గ్లోబలైజేషన్ కారణంగా వచ్చిన మార్పులు అన్నీ ఇన్నీ కావు. ఐటీ ప్రవేశంతో జీవితాలు మారిపోయాయి. స్త్రీలకు తాము చదివిన చదువులకు తగ్గట్టుగా ఉద్యోగాలు వచ్చాయి. ఆర్థిక స్వావలంబన పెరిగింది. పురుషుడితో సమానంగా తానూ ఎదిగాననే ఆత్మవిశ్వాసం వచ్చింది. లక్షల్లో జీతాలతో పాటు తన కోర్కెలను స్వేచ్ఛగా వెల్లడించే అవకాశాలు వచ్చాయి. దీని ప్రభావం సాహిత్యం మీద పడిందా? ఇవన్నీ ప్రశ్నలే. జీవితం సంతృప్త స్థాయికి చేరిందనుకోవాలా? అందుకే వ్యక్తిగత వ్యవహారాలకే నేటి కవయిత్రులు పరిమితమవుతున్నారని భావించాలా? ఇదంతా కావచ్చు కానీ నా మటుకు నాకు అనిపించింది ఏమిటంటే.. ఓ కేంద్రీకృత ఉద్యమం లేకపోవడమే ఇందుకు ప్రధాన కారణంగా కనిపిస్తున్నది. అసలు ఉద్యమం అనేదే లేకుండాపోయింది. కథకుడు ఖదీర్‌బాబు చెప్పినట్టు 'కనీసం ఊళ్లు పట్టుకు ఊరేగడానికి ఉద్యమమూ లేదు' అన్నట్టుగా మారింది. అమ్మ నవలలో 'పావెల్ చేత మన ఆలోచనలన్నింటికీ కేంద్రం ఉద్యమమే కావాలి' అని మాక్సిం గోర్కీ చెప్పిస్తాడు. ఆ కేంద్ర స్థానాన్ని, ఆ ఉద్యమాన్ని ఇక్కడివారు పట్టించుకోకపోవడం వల్లనే ఇలా జరుగుతోందా? రాష్ట్రం విడిపోవడానికి ముందు తెలంగాణ సాధన కోసం అనేక మంది కవయిత్రులు ఉద్యమ కవిత్వాన్ని అద్భుతంగా రాశారు. దాని ప్రభావం కచ్చితంగా ఉద్యమంపై పడి అది మరింత బలపడింది. కవిత్వమో, పాటో, కథో, నవలో మొత్తానికి తెలంగాణ ఉద్యమానికి అనుకూలంగా, ప్రత్యేక రాష్ట్రం రావాల్సిన ఆవశ్యకతపై సాహిత్య సృజన జరిగింది. రాష్ట్రం సిద్ధించింది. చిరకాల కోరిక ఈడేరింది. ప్రాంతీయ ఉద్యమాలే ఆలంబనగా ఆ సాహిత్యం వచ్చింది. అయితే, ఆ తర్వాత అంతే ఉద్యమ, సామాజిక స్ఫూర్తిని ఇవ్వాల్సిన సాహిత్యం కూడా నిలిచిపోయిందా. ఇప్పుడూ కవయిత్రులు రాస్తున్నారు కదా అనే ప్రశ్న రావచ్చు. వస్తోంది. ఆ కాలంతో పోల్చుకుంటే చాలా తక్కువగానే రాస్తున్నారు. తాము స్పందించకపోతే ఎలా అనే కారణంగానే ఒకటి, రెండు రాస్తున్నారు. ఎక్కువగా మాత్రం కవయిత్రులు తమ వ్యక్తిగతానికే పరిమితం అవుతున్నారని అనిపిస్తున్నది. అంతకుముందు ఉమ్మడి ఏపీలో వచ్చిన అనేకానేక ఉద్యమాలకు స్ఫూర్తి ఆ నాటి సాహిత్యమే. ఆ తర్వాత వచ్చిన పరిణామాల ప్రభావం సాహిత్యంపై పడటమే ప్రధాన కారణంగా కనిపిస్తున్నది. ఇప్పుడు రాస్తున్న కవయిత్రుల్లో చాలామంది అద్భుత కవిత్వాన్నే రాస్తున్నారు. కానీ, ఎక్కడో ఓ వెలితి వెంటాడుతోంది.

# రోజూ ఉదయం కడుపులో మంటగా ఉంటుందా అయితే ఈ చిట్కాలను పాటించండి



సాధారణంగా చాలా మంది అప్పుడప్పుడు అసిడిటీ సమస్యతో బాధపడుతుంటారు. ఇది వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయి. కారం, మసాలాలు ఉన్న ఆహారాలను అధికంగా తినడం, వేళ తప్పించి భోజనం చేయడం, టీ, కాఫీలను అతిగా తాగడం, భోజనం ఎక్కువగా తీసుకోవడం వంటి అనేక కారణాల వల్ల అసిడిటీ వస్తుంది. దీంతో ఏం చేయాలో తోచదు. మెడికల్ షాపుకు వెళ్లి మందులను కొని తెచ్చి వేసుకుంటారు. అయితే దీర్ఘకాలంలో ఇలా చేయడం మంచిది కాదు. దీంతో పలు సైడ్ ఎఫెక్ట్స్ వస్తాయి. ఇక కొందరికి రోజంతా అసిడిటీ ఉండదు. కానీ ఉదయం పూట మాత్రం అసిడిటీ ఉంటుంది. ఇలాంటి వారు కింద చెప్పిన పలు చిట్కాలను పాటించడం వల్ల అసిడిటీ సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు. దీంతో ఎంతగానో రిలీఫ్ లభిస్తుంది.

**నిమ్మరసం..**

అసిడిటీ సమస్యను తగ్గించడంలో నిమ్మరసం ఎంతగానో పనిచేస్తుంది. అయితే నిమ్మరసం కూడా యాసిడ్‌ను కలిగి ఉంటుంది కదా.. అని చాలా మంది అనుకుంటారు. కానీ నిజానికి నిమ్మరసాన్ని మనం తాగితే అది మన శరీరంలో చేరాక ఆమ్లత్వాన్ని కోల్పోతుంది. దీంతో మనకు మేలు జరుగుతుంది. కనుక అసిడిటీ సమస్య ఉన్నవారు నిరభ్యంతరంగా నిమ్మరసం తాగవచ్చు. ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కాస్త నిమ్మరసం కలిపి తాగితే అసిడిటీ సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే అజీర్ణం కూడా తగ్గుతుంది. ఇక ఉదయాన్నే పరగడుపునే 30 ఎంఎల్ మోతాదులో కలబంద రసాన్ని సేవిస్తున్నా కూడా జీర్ణ సమస్యల నుంచి బయట పడవచ్చు. జీర్ణ వ్యవస్థ పనితీరును మెరుగు పరచడంలో కలబంద ఎంతగానో పనిచేస్తుంది. కలబంద రసాన్ని సేవిస్తుంటే అసిడిటీ నుంచి తక్షణమే ఉపశమనం లభిస్తుంది. దీంతోపాటు గ్యాస్, కడుపు ఉబ్బరం కూడా తగ్గుతాయి.

**సోంపు గింజలు..**

ఉదయం అసిడిటీ ఎక్కువగా ఉంటే దాన్ని తగ్గించేందుకు సోంపు గింజలు కూడా ఎంతగానో పనిచేస్తాయి. సోంపు గింజలను తీసుకుని నోట్లో వేసుకుని నమిలి తింటుంటే అసిడిటీ తగ్గుతుంది. లేదా సోంపు గింజలను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగుతుండవచ్చు. దీంతో కూడా జీర్ణ సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు. ఇక జీర్ణ సమస్యలను తగ్గించడంలో అల్లం కూడా అద్భుతంగానే పనిచేస్తుంది. రోజుకు రెండు సార్లు భోజనానికి ముందు అల్లం రసాన్ని ఒక టీస్పూన్ మోతాదులో సేవించాలి. అల్లం రసం కడుపులో మంటను తగ్గిస్తుంది. పొట్టను ప్రశాంతంగా ఉండేలా చూస్తుంది. పొట్టలో ఉండే అసౌకర్యాన్ని కూడా తగ్గిస్తుంది.

**చల్లని పాలు..**

వేడి పాలను తాగితే పొట్టలో ఆమ్లత్వం పెరుగుతుంది. కానీ చల్లని పాలను తాగితే పొట్టలో ఆమ్లత్వం తగ్గుతుంది. దీంతో అసిడిటీ నుంచి బయట పడవచ్చు. కనుక కడుపులో మంటగా ఉన్నప్పుడు వేడి పాలను కాకుండా చల్లని పాలను తాగితే మేలు జరుగుతుంది. కడుపులో రోజంతా మంటగా ఉండేవారు కొబ్బరినీళ్లను తాగుతుండాలి. దీంతో చక్కని ఉపశమనం లభిస్తుంది. అలాగే తులసి ఆకులను నేరుగా అలాగే తింటున్నా కూడా కడుపులో మంట నుంచి ఉపశమనం పొందవచ్చు. ఇలా పలు చిట్కాలను పాటించడం వల్ల కడుపులో మంటను తగ్గించుకోవచ్చు. జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగుపడుతుంది.

# కలబందను అసలు ఎలా తీసుకోవాలి



ఆయుర్వేద ప్రకారం కలబంద ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. కలబందలో ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయి. కలబంద గుజ్జును తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. చాలా మంది ప్రస్తుతం కలబందను ఇండ్లలోనే పెంచుతున్నారు. దీంతో మనకు కలబంద ఎప్పుడు కావాలంటే అప్పుడు లభిస్తుంది. ఇక మార్కెట్‌లోనూ కలబంద జ్యూస్‌ను విక్రయిస్తున్నారు. దీన్ని కూడా మనం ఉపయోగించవచ్చు. అయితే కలబంద నిజంగా మనకు ఆరోగ్య ప్రదాయిని అనే చెప్పవచ్చు. కలబంద జ్యూస్‌ను తాగడం లేదా కలబంద గుజ్జును ఉపయోగించడం వల్ల మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. అందానికి, శిరోజాల సంరక్షణకు కూడా కలబంద ఎంతగానో ఉపయోగపడుతుంది. అయితే దీన్ని ఎలా తీసుకోవాలి అనే విషయం చాలా మందికి తెలియదు.

**ఇలా తీసుకోవాలి..**

కలబంద గుజ్జు లేదా జ్యూస్‌ను నేరుగా అలాగే తీసుకోవచ్చు. అయితే కలబంద రుచి కొందరికి నచ్చకపోవచ్చు. ఇది కొందరికి చేదుగా, వగరుగా అనిపిస్తుంది. కనుక అలాంటి వారు తేనెను చేర్చి తీసుకోవచ్చు. అయితే కలబందను అలర్జీలు ఉన్నవారు తీసుకోకూడదు. కలబందను తింటే కొందరికి పడదు. దీంతో వారికి చర్మంపై దురదలు వస్తాయి. కొందరికి వాంతులు, విరేచనాలు అయ్యే అవకాశాలు ఉంటాయి. కనుక ఈ సమస్యలు ఎదుర్కొనే వారు కలబందను తినకూడదు. కలబందలో మన శరీరానికి ఉపయోగపడే అనేక ఔషధ గుణాలతోపాటు విటమిన్లు, మినరల్స్ కూడా ఉంటాయి. అందువల్ల కలబందను రోజూ తింటే అనేక లాభాలను పొందవచ్చు.

**రోగ నిరోధక శక్తికి..**

కలబందను రోజూ ఒక టీస్పూన్ మోతాదులో జెల్ తినవచ్చు. అదే జ్యూస్ అయితే రోజూ 30 ఎంఎల్ మోతాదులో తాగవచ్చు. కలబందలో విటమిన్లు ఎ, సి, ఇ, పలు రకాల బి విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. కలబందలో ఉండే విటమిన్ ఎ మన శరీర రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. అలాగే కంటి చూపును మెరుగు పరుస్తుంది. కలబందను రోజూ తీసుకోవడం వల్ల కంటి చూపు పెరిగి కళ్లద్దాలను తీసి పడేస్తారు. ఇక కలబందలో ఉండే విటమిన్ సి మన శరీర ఇమ్యూనిటీ పవర్‌ను పెంచుతుంది. దీంతో రోగాల నుంచి రక్షణ లభిస్తుంది. తీవ్రమైన వ్యాధులు రాకుండా ఉంటాయి.

**శిరోజాలు, ముఖానికి..**

కలబంద మన జీర్ణవ్యవస్థకు ఎంతో మేలు చేస్తుంది. కలబందను రోజూ తింటుంటే జీర్ణవ్యవస్థ శుభ్రంగా మారుతుంది. గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం తగ్గుతాయి. జీర్ణవ్యవస్థలో ఉండే వ్యర్థాలు బయటకు పోతాయి. కలబంద శిరోజాలు, ముఖానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. దీంతో తయారు చేసే ఫేస్ ప్యాక్ లేదా హెయిర్ ప్యాక్‌లను ఉపయోగించడం వల్ల ముఖం కాంతివంతంగా మారడమే కాదు, శిరోజాలు ఆరోగ్యంగా కూడా ఉంటాయి. శిరోజాలు ఒత్తుగా, దృఢంగా పెరుగుతాయి. కలబందలో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నాశనం చేస్తాయి. దీంతో క్యాన్సర్ వంటి వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. గుండె పనితీరు మెరుగు పడుతుంది. ఇలా కలబంద వల్ల మనం అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# ముఖేష్ అంబానీ, ఆదానీల అదృష్టాన్ని మార్చిన కాల్పుల విరమణ



మరోవైపు గౌతమ్ అదానీ నికర విలువ కూడా బాగా పెరిగింది. ప్రత్యేకత ఏమిటంటే, ఐదు పని దినాలలో అదానీ నికర విలువ అంబానీ కంటే ఎక్కువ పెరిగింది. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం, గౌతమ్ అదానీ నికర విలువ.. భారతదేశం-పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణ తర్వాత, ఆసియాలోని ఇద్దరు ధనవంతులైన వ్యాపారవేత్తలు ముఖేష్ అంబానీ, గౌతమ్ అదానీల అదృష్టం మారిపోయినట్లు కనిపిస్తోంది. ప్రత్యేకత ఏమిటంటే ముఖేష్ అంబానీ రూ.100 బిలియన్ల లేదా అంతకంటే ఎక్కువ సంపద కలిగిన బిలియనీర్ల గుంపులో చేరారు. మరోవైపు ప్రపంచంలోని టాప్ 20 ధనవంతుల జాబితాలో గౌతమ్ అదానీ చోటు దక్కించుకున్నారు. బ్లూమ్‌బెర్గ్ డేటాను పరిశీలిస్తే, ఆసియాలోని అత్యంత ధనవంతుడైన వ్యాపారవేత్త ముఖేష్ అంబానీ నికర విలువ 5 రోజుల్లో 6 బిలియన్ డాలర్లు పెరిగింది. ఆసియాలో రెండవ అత్యంత ధనవంతుడైన వ్యాపారవేత్త గౌతమ్ అదానీ నికర విలువ 9.2 బిలియన్లు పెరిగింది. ఇప్పుడు ఇద్దరు బిలియనీర్ల నికర విలువ ఎంత ఉందో తెలుసుకుందాం.

**ముఖేష్ అంబానీ సంపద ఎంత పెరిగింది?**

గత ఐదు పని దినాలలో ఆయన నికర విలువలో విపరీతమైన పెరుగుదల కనిపించింది. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం.. ముఖేష్ అంబానీ మొత్తం నికర విలువ మే 9న %వి%99 బిలియన్లు కాగా, మే 16న అది %వి%105 బిలియన్లకు పెరిగింది. అంటే 5 పని దినాలలో ముఖేష్ అంబానీ నికర విలువ 6 బిలియన్లకు పైగా అంటే రూ.51 వేల కోట్లకు పైగా పెరిగింది. ముఖేష్ అంబానీ 100 బిలియన్ డాలర్ల నికర విలువ కలిగిన ఎలైట్ గ్రూపులో చేరారు. కాల్పుల విరమణ తర్వాత, రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లలో మంచి పెరుగుదల కనిపించింది. ఆ తర్వాత అతని నికర విలువలో పెరుగుదల ఉంది.

**అదానీ నికర విలువ కూడా పెరిగింది:**

మరోవైపు గౌతమ్ అదానీ నికర విలువ కూడా బాగా పెరిగింది. ప్రత్యేకత ఏమిటంటే, ఐదు పని దినాలలో అదానీ నికర విలువ అంబానీ కంటే ఎక్కువ పెరిగింది. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం, గౌతమ్ అదానీ నికర విలువ మే 9న %వి%74.4 బిలియన్లు కాగా, మే 16న అది 83.6 బిలియన్లకు పెరిగింది. అంటే గౌతమ్ అదానీ నికర విలువ 9.2 బిలియన్లు అంటే దాదాపు రూ.79 వేల కోట్లు పెరిగింది. అతను ప్రపంచంలోని టాప్ 20 బిలియనీర్ల జాబితాలో కూడా చేరాడు. అతను ఇదే వేగంతో కదులుతూ ఉంటే, అతను 100 బిలియన్లకు దగ్గరగా చేరుకోవచ్చు.

# పెరిగిన బంగారం ధరలు.. తగ్గుతోన్న వెండి.. నేటి ధరలు ఎలా ఉన్నాయంటే..

భారతీయులు పసిడి ప్రియులు. బంగారం, వెండి వంటి లోహాలను కొనుగోలు చేయడనికి ఎక్కువగా ఇష్టపడతారు. బంగారం నగలు అలంకారానికి, స్టేటస్ సిబంల్ గా మాత్రమే కాదు కరోనా తర్వాత పసిడి, వెండిని మంచి పెట్టుబడిగా కూడా భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో పసిడికి వెండి భారీ డిమాండ్ నెలకొంది. అయితే అంతర్జాతీయ మార్కెట్ పరిస్తితులను బట్టి దేశీయంగా బంగారం ధరల్లో హెచ్చుతగ్గులు చోటు చేసుకుంటాయి. ఈ రోజు (మే 17వ తేదీ) శనివారం బంగారం ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.. సిడి ప్రియులకు ఊరటనిచ్చేలా గత కొంతకాలం నుంచి బంగారం ధరలు తగ్గతూ వచ్చాయి. నెల క్రితం లక్ష రూపాయల దగ్గర ట్రేడ్ అయిన స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారం ధర ఏకంగా 95 వేలకు పడిపోయింది. 22 క్యారెట్ల బంగారం 87 దిగువన ట్రేడ్ అవుతోంది. దీంతో శుభకార్యాలకు బంగారం కొనాలనుకున్న వారు షాపులకు ఎగబడ్డారు. మరికొంతమంది మాత్రం బంగారం ఇంకా కొంచెం తగ్గితే తీసుకుందామని అనుకున్నారు. అయితే, ఇప్పుడు బంగారం కొనాలనుకునే వారికి నిజంగా ఇది షాకింగ్ విషయమే.. బంగారం ధరలు పెరిగాయి. రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా దేశ వ్యాప్తంగా ఉన్న ప్రధాన నగరాల్లో శనివారం ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం..

**తెలుగు రాష్ట్రాల్లో నేటి ధరలు ఎలా ఉన్నాయంటే**

హైదరాబాద్ నగరంలో పసిడి ధర శుక్రవారం 10 గ్రాముల మేలిమి 24 క్యారెట్ల బంగారం ధర రూ. 95,130 ఉంది. ఈ రోజు 10 రూపాయలు పెరిగి 95140 లకు చేరుకుంది. మరోవైపు శుక్రవారం 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 87,200 లు ఉండగా.. 10 రూపాయల మేర పెరిగి 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 87210లకు చేరుకుంది. ఇవే ధరలు తెలుగు రాష్ట్రాల్లో ప్రధాన నగరాలైన పొద్దుటూరు, రాజమండ్రి, విజయవాడ, విశాఖపట్నం, వరంగల్, నిజామాబాద్ సహా ప్రధాన నగరాల్లో కొనసాగుతున్నాయి.




**దేశంలో ప్రధాన నగరాల్లో నేటి ధరలు ఎలా ఉన్నాయంటే..**

దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధర నిన్నటి కంటే స్వల్పంగా పెరుగుదల నమోదు చేసుకున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల బంగారం ధర 22 క్యారెట్ల ధర రూ. 87360గా ఉంది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 95290కు చేరుకుంది. ఇక చెన్నై, ముంబై, కోల్‌కతా, బెంగళూరు, కేరళ వంటి ప్రధాన నగరాల్లో 10 గ్రాముల బంగారం ధర 22 క్యారెట్ల ధర రూ. 87,210లు ఉండగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.95,140లకు చేరుకుంది.

**కృష్ణుడు ప్రతిష్ఠించిన లింగం.. షుగర్ వ్యాధిని నయం చేసే ఆలయం..**

**నేటి వెండి ధరలు**

బంగారం తర్వాత అధికంగా కొనుగోలు చేసే లోహం వెండి .. దీని ధరలు గత కొంత కాలంగా మెల్లగా దిగుతూ వస్తున్నాయి. ఈ రోజు కూడా కేజీకి రూ. 100 లు తగ్గి వెండి ధర రూ. 1,07,900లకు చేరుకుంది. పెరిగిన బంగారం ధరలు.. తగ్గుతోన్న వెండి.. నేటి ధరలు ఎలా ఉన్నాయంటే..

# ఏసీ కంప్రెసర్‌ను ఎక్కడ ఏర్పాటు చేయాలి? చాలా మందికి తెలియని విషయాలు ఇవే!



వంటి కంపెనీల అధికారిక వెబ్‌సైట్‌లో ఏసీని ఇన్‌స్టాల్ చేసేటప్పుడు ప్రత్యక్ష సూర్యకాంతి లేని ప్రదేశంలో అవుట్‌డోర్ యూనిట్‌ను ఇన్‌స్టాల్ చేయాలని చెబుతోంది. అలాగే కంప్రెసర్ నుండి బయటకు వచ్చే వేడి గాలిని ఏదో ఒకదాని ద్వారా నిరోధించబడిన ప్రదేశంలో.. మార్కెట్‌కి వెళ్లి ఏసీ కొనడం పెద్ద విషయం కాదు. కానీ మీ ఎయిర్ కండిషనర్ అవుట్‌డోర్ యూనిట్ ఎక్కడ ఇన్‌స్టాల్ చేయబడిందనే దానిపై పనితీరు ఆధారపడి ఉంటుందని టెక్ నిపుణులు చెబుతున్నారు. గదిని చల్లబరచడం కంప్రెసర్ చేతుల్లో ఉంటుంది. అందుకే మీరు కొత్త ఏసీని ఇన్‌స్టాల్ చేసినప్పుడల్లా లేదా ఇంటిని మార్చిన తర్వాత దాన్ని తిరిగి ఇన్‌స్టాల్ చేసినప్పుడల్లా కంప్రెసర్‌ను ఉంచే స్థలం సరిగ్గా ఉండాలని గుర్తుంచుకోండి. ఏసీ కంప్రెసర్‌ను సరైన స్థానంలో ఉంచనట్లయితే అది చాలా నష్టాలను కలిగిస్తుంది. ఏసీ కంప్రెసర్‌ను తప్పుడు స్థానంలో ఇన్‌స్టాల్ చేయడం వల్ల కలిగే మొదటి ప్రతికూలత ఏమిటంటే కూలింగ్ సామర్థ్యం తగ్గవచ్చు. దీని అర్థం ఏసీ గదిని చల్లబరచడానికి ఎక్కువ సమయం పడుతుంది. దీనివల్ల విద్యుత్ వినియోగం పెరుగుతుంది. వినియోగం పెరగడం వల్ల విద్యుత్ బిల్లు కూడా పెరగవచ్చు. ఇది మాత్రమే కాదు, ఏసీని తప్పు స్థానంలో ఉంచినట్లయితే ఉష్ణోగ్రత 50 డిగ్రీల కంటే ఎక్కువగా ఉంటే కంప్రెసర్ వేడెక్కే సమస్య ఉండవచ్చు.

**ఏసీ కంప్రెసర్‌ను ఎక్కడ ఉంచాలి?**

వంటి కంపెనీల అధికారిక వెబ్‌సైట్‌లో ఏసీని ఇన్‌స్టాల్ చేసేటప్పుడు ప్రత్యక్ష సూర్యకాంతి లేని ప్రదేశంలో అవుట్‌డోర్ యూనిట్‌ను ఇన్‌స్టాల్ చేయాలని చెబుతోంది. అలాగే కంప్రెసర్ నుండి బయటకు వచ్చే వేడి గాలిని ఏదో ఒకదాని ద్వారా నిరోధించబడిన ప్రదేశంలో ఏసీ కంప్రెసర్‌ను అమర్చకూడదు. మీరు మీ ఇంట్లో స్ప్లిట్ ఏసీని ఇన్‌స్టాల్ చేసుకున్నప్పుడు ఇండోర్ యూనిట్ బయటి భాగం ఏ వైపు నుండి బయటకు వస్తుందో గమనించండి. ప్రత్యక్ష సూర్యకాంతి ఉన్న ప్రదేశంలో అవుట్‌డోర్ యూనిట్‌ను ఏర్పాటు చేయకూడదు. మీ ఒక ప్రదేశంలో అమర్చబడినప్పటికీ సూర్యకాంతి నేరుగా ఏసీ కంప్రెసర్‌పై పడకుండా నీడను ఏర్పాటు చేసుకోండి.

# డోనాల్డ్ ట్రంప్ సర్కార్ మరో సంచలన నిర్ణయం.. సామాన్య భారతీయుల జేబుకు చిల్లు!

మీరు అమెరికాలో నివసిస్తూ భారతదేశంలోని మీ కుటుంబానికి డబ్బు పంపుతుంటే, ఈ వార్త మిమ్మల్ని దిగ్భ్రాంతికి గురిచేయవచ్చు! లకు అమెరికా మరో బిగ్ షాక్ ఇవ్వబోతుంది. అమెరికా పార్లమెంటులో కొత్త బిల్లు ప్రవేశపెట్టేందుకు సన్నద్ధమవుతోంది డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం. రిపబ్లిక్ పార్టీ కొత్తగా ఒక పన్ను చట్టాన్ని తీసుకురావాలని చూస్తోంది. మీరు అమెరికాలో నివసిస్తూ భారతదేశంలోని మీ కుటుంబానికి డబ్బు పంపుతుంటే, ఈ వార్త మిమ్మల్ని దిగ్భ్రాంతికి గురిచేయవచ్చు! లకు అమెరికా మరో బిగ్ షాక్ ఇవ్వబోతుంది. అమెరికా పార్లమెంటులో కొత్త బిల్లు ప్రవేశపెట్టేందుకు సన్నద్ధమవుతోంది డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం. రిపబ్లిక్ పార్టీ కొత్తగా ఒక పన్ను చట్టాన్ని తీసుకురావాలని చూస్తోంది. ఇదే జరిగితే అమెరికాలోని లక్షలాది మంది భారతీయులకు పెద్ద ఎదురుదెబ్బ. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 'ది వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్' పేరుతో కొత్త పన్ను చట్టాన్ని తీసుకురావాలని భావిస్తున్నారు. అమెరికాలో ఉన్న విదేశీయులు, ముఖ్యంగా భారతీయులు పంపే నగదు బదిలీలపై 5 శాతం పన్ను విధించాలని ఆయన సూచించారు. ఈ కొత్త రెమిటెన్స్ పన్ను ప్రతిపాదన ప్రస్తుతం అమెరికా ప్రతినిధుల సభలో బిల్లుగా ప్రవేశపెడతారు. ఇది అమల్లోకి వస్తే, అమెరికాలో పనిచేస్తున్న 1బీ వీసాదారులు, గ్రీన్ కార్డు కలిగినవారు, %చీ=×%లు తాము పంపే డబ్బుపై 5 శాతం అదనపు భారం మోపాల్సి వస్తుంది. రియల్ ఎస్టేట్, విద్య, వైద్య ఖర్చుల కోసం తమ దేశానికి డబ్బు పంపే లపై భారీగా భారం పడనుంది. అమెరికాలో ఉన్న భారతీయులు.. స్వదేశంలో ఉన్న తమ వారికి 11వందల 60 డాలర్లు అనగా దాదాపు రూ.లక్ష పంపిస్తే, అందులో ఐదు శాతం.. రూ.5వేలను పన్నుగా చెల్లించాలి. హెచ్-1బీ, ఎఫ్-1 లేదా జే-1 వీసాదారులు, గ్రీన్ కార్డుదారులు, తగిన గుర్తింపు పత్రాలు లేనివారు నగదు బదిలీలు చేసినప్పుడు ఈ పన్ను చెల్లించాల్సిందే..! అమెరికా పార్లమెంటులో సమర్పించబోయే ఈ కొత్త బిల్లు 389 పేజీల పొడవు ఉంది. పేజీ నంబర్ 327లో ఒక లైన్ రాసి ఉంది. అమెరికా పౌరుడు కాకపోతే, వెలుపలకు పంపిన డబ్బుపై 5 శాతం పన్ను విధించడం జరుగుతుంది. ప్రపంచ బ్యాంకు తాజా నివేదిక ప్రకారం, రెమిటెన్స్ రూపంలో అత్యధికంగా ఆదాయం పొందే దేశంగా భారత్ 2008 నుంచి మొదటిస్థానంలో కొనసాగుతోంది. ప్రస్తుత ఏడాది ప్రపంచ మొత్తం రెమిటెన్స్‌లలో 14 శాతం భారత్‌కు వచ్చిందని అంచనా. అమెరికా ప్రభుత్వ నిర్ణయం, లక్షలాది మంది భారతీయ ప్రవాసులకు ఆర్థికంగా కొత్త భారంగా మారే అవకాశముంది. పై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. అమెరికాలో దాదాపు 45 లక్షల మంది భారతీయులు నివసిస్తున్నారు. వీరిలో ఎక్కువ మంది లేదా 1 వీసాపై, గ్రీన్ కార్డ్ హోల్డర్లు ఉన్నారు. ఈ వ్యక్తులు ప్రతి నెలా ఇంటికి డబ్బు పంపుతారు. కొన్నిసార్లు వారి తల్లిదండ్రుల మందుల కోసం, కొన్నిసార్లు వారి సోదరి, సోదరుల చదువు కోసం, కొన్నిసార్లు ఎవరికైనా వివాహానికి సహాయం చేయడానికి.. ఇలా పంపించే వాటన్నింటిపై ట్రంప్ ప్రభుత్వం పన్ను విధించబోతోంది. 2023-24 సంవత్సరంలో, భారతదేశం అమెరికా నుండి 32 బిలియన్ డాలర్ల రెమిటెన్స్‌ను అందుకుంది. దీనిపై మనం 5% పన్ను విధిస్తే, భారతీయులు ఏటా దాదాపు 1.6 బిలియన్ డాలర్ల అదనపు భారాన్ని మోయవలసి ఉంటుంది. అతి ముఖ్యమైన విషయం ఏమిటంటే, మీరు రూ. 5,000 లేదా రూ. 5 లక్షలు పంపినా, ప్రతి బదిలీపై ఈ పన్ను విధించడం జరుగుతుంది. మే 26 నాటికి అమెరికా ప్రతినిధుల సభలో బిల్లు ఆమోదం పొందేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. జూలై 4 (అమెరికా స్వాతంత్ర్య దినోత్సవం) నాటికి దీనిని చట్టంగా మార్చడానికి ప్రయత్నాలు జరుగుతాయి. అంటే, అది ఆమోదం పొందితే, జూలై నుండే డబ్బు పంపడంపై 5% పన్ను ప్రారంభమవుతుంది.



# నమ్మలేని ఫీచర్స్‌తో రెండు బైక్స్ రిలీజ్ చేసిన టీవీఎస్.. వారే అసలు టార్గెట్..!



భారతదేశంలో ప్రజలు ఇటీవల కాలంలో మోటర్ బైక్స్ అధికంగా వినియోగిస్తున్నారు. ముఖ్యంగా తగ్గుతున్న ప్రజారవాణా సౌకర్యాల కారణంగా ప్రతి ఇంటికి ఓ బైక్ గానీ, స్కూటర్ గానీ ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. దేశంలో గ్రామీణ ప్రాంత ప్రజలు ఎక్కువ మైలేజ్ ఇచ్చే బైక్స్ కొనుగోలు ఆసక్తి చూపుతారు. ఈ తరహా బైక్స్‌ను టీవీఎస్ కంపెనీ లాంచ్ చేస్తూ ఉంటుంది.తాజాగా టీవీఎస్ ఎంట్రీ లెవల్ కమ్యూటర్ బైక్‌అయిన టీవీఎస్ స్పోర్ట్ బైక్ అప్‌డేట్ వెర్షన్ అయిన ఈఎస్ ప్లస్ వేరియంట్‌ను లాంచ్ చేసింది. టీవీఎస్ కంపెనీ ఎంట్రీ-లెవల్ కమ్యూటర్ బైక్ అయిన స్పోర్ట్ కు కొత్త అప్డేట్ ఇచ్చి 2025 స్పోర్ట్ ఈఎస్ ప్లస్ వేరియంట్‌ను విడుదల చేసింది. ఈ కొత్త మోడల్ ధర రూ.59,881 (ఎక్స్-షోరూమ్) నుంచి ప్రారంభమవుతుంది. ఈ బైక్ డిజైన్ గురించి చెప్పాలంటే మోడల్ పెద్దగా మారలేదు. అయితే ఈఎస్ ప్లస్ అపేడేట్ వెర్షన్ స్పోర్టియర్ గ్రాఫిక్స్‌తో పాటు కొత్త రంగు ఎంపికలతో ఆకట్టుకుంటుంది. గ్రే రెడ్, బ్లాక్ నియాన్ రంగులతో లాంచ్ చేసింది. "స్పోర్ట్" బ్రాండింగ్ వెనుక వైపు ప్యానెల్‌లో బోల్డ్ ఫాంట్లో స్పష్టంగా ఆకట్టుకుంటుంది. టీవీఎస్ స్పోర్ట్ ఇంజిన్‌ను 110 సీసీతోనే లాంచ్ చేసింది. అంటే 2025 స్పోర్ట్ ఈఎస్ ప్లస్ బైక్‌కు శక్తినివ్వడానికి సుపరిచితమైన 109.7 సీసీ ఎయిర్-కూల్డ్ ఇంజిన్‌తో లాంచ్ చేశారు. అందువల్ల ఈ బైక్ 8 హెచ్‌పీ పవర్ అవుట్ పుట్‌తో పాటు 8.7 ఎన్ఎం పీక్ టార్క్ న్ను ఉత్పత్తి చేస్తుంది. ఈ బైక్ ఓబీడీ-2బీ కంప్లైంట్, తాజా ఉద్గార ప్రమాణాలకు అనుగుణంగా ఉంటుంది. ఈ బైక్ ఫోర్ స్పీడ్ గేర్‌బాక్స్‌తో అనుసంధానం చేసి వస్తుంది. ఈ బైక్‌పై గంటకు 90 కిలోమీటర్ల గరిష్ట వేగంతో దూసుకుపోవచ్చు. టీవీఎస్ స్పోర్ట్ ఈఎస్ ప్లస్ బైక్ సస్పెన్షన్ విధులను నిర్వహించేందుకు ముందు భాగంలో టెలిస్కోపిక్ ఫోర్కులు, వెనుక భాగంలో ట్విన్ షాక్ అబ్జార్బర్లను అందిస్తుంది. ఈ బైక్ ట్యూబ్స్ టైర్లతో కూడిన 5-స్పోక్ అల్లాయ్ వీల్‌పై నడుస్తుంది. బ్రేకింగ్ విధుల కోసం ముందు, వెనుక డ్రమ్ బ్రేక్‌లను ఇచ్చారు. స్పోర్ట్ శ్రేణిలో ఇప్పుడు మూడు వేరియంట్లు ఉన్నాయి: సెల్ఫ్ స్టార్ట్ ఈఎస్, సెల్ఫ్ స్టార్ట్ ఎస్ ప్లస్, సెల్ఫ్ స్టార్ట్ ఈఎల్ఎస్. ఈ బైక్స్ ధరలు రూ. 59,881 నుంచి రూ. 71,785 వరకు ఉన్నాయి.

# శత్రువుల వెన్నులో వణుకు పుట్టించేలా ఆయుధ శక్తి బలోపేతం.. డిఫెన్స్ బడ్జెట్ రూ.50 వేల కోట్లు!



ఆపరేషన్ సిందూర్ తర్వాత రక్షణ బడ్జెట్లో సాంకేతిక పరిజ్ఞానం, మందుగుండు సామగ్రి కొనుగోలు, కొత్త ఆయుధాల ఖర్చులను దృష్టిలో ఉంచుకుని ఈ దిశగా సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. తాజాగా పెంచే బడ్జెట్‌ను పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఆమోదం లభించే అవకాశాలున్నాయి.. ఒక చెంపమీద కొడితే రెండు చెంపలు వాయించే కాలమిది. అందుకే మన చుట్టూ శత్రువులు పెరుగుతున్న నేపథ్యంలో దేనికైనా రెడీ అనేలా రక్షణ రంగాన్ని మరింత స్ట్రాంగ్ చేస్తోంది కేంద్రం. ఎలాంటి ఉపద్రవం ఎదురైనా.. శత్రువుల వెన్నులో వణుకు పుట్టించేలా ఆయుధ శక్తిని బలోపేతం చేస్తోంది. ఇందులో భాగంగా డిఫెన్స్ బడ్జెట్?ను మరో రూ.50 వేల కోట్లను పెంచేందుకు కసరత్తు చేస్తోంది. ఆపరేషన్ సిందూర్ తర్వాత రక్షణ బడ్జెట్లో సాంకేతిక పరిజ్ఞానం, మందుగుండు సామగ్రి కొనుగోలు, కొత్త ఆయుధాల ఖర్చులను దృష్టిలో ఉంచుకుని ఈ దిశగా సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. తాజాగా పెంచే బడ్జెట్‌ను పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఆమోదం లభించే అవకాశాలున్నాయి. దాంతో డిఫెన్స్‌కు కేటాయించిన నిధులు రూ.7 లక్షల కోట్లు దాటుతాయి. ఈ 7 లక్షల కోట్ల బడ్జెట్ మొత్తాన్ని రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్, ఆయుధాల కొనుగోళ్లు, ఇతర అవసరమైన వస్తువుల కొనుగోలుకు వాడనున్నారు 2014లో నరేంద్ర మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రక్షణ శాఖపై ఎక్కువగా శ్రద్ధ చూపుతున్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరమే ఏకంగా రూ. 2.29 లక్షల కోట్లను కేటాయించారు. 2025. 2026 సంవత్సరానికి కేంద్రం రక్షణ శాఖకు రికార్డు స్థాయిలో 6.81 లక్షల కోట్లను కేటాయించింది. గత సంవత్సరం కంటే ఇది చాలా ఎక్కువ. 2024..2025 సంవత్సరానికి కేంద్రం 6.22 కోట్లను కేటాయించింది. 2025..2026 సంవత్సరానికి ఆ నిధుల్ని 9.2 శాతం పెంచేసింది. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి, గత 10 సంవత్సరాలలో రక్షణ బడ్జెట్ దాదాపు మూడు రెట్లు పెరిగింది

# ఈ 7 సీటర్స్ కారు ప్రియులకు గుడ్‌న్యూస్.. లక్ష రపాయల వరకు తగ్గింపు..!



రెనాల్ట్ కిగర్ పై రూ.లక్ష వరకు తగ్గింపు ఆఫర్ కూడా ఉంది. ఈ కాంపాక్ట్ 2024 మోడల్‌లో ట్రైబర్ లాంటి ఆఫర్ ఉంది. కాగా కంపెనీ 2025 మోడల్‌పై రూ. 50,000 వరకు తగ్గింపును ఇస్తోంది. ఈ కారులో.. భారతదేశంలోని 7-సీట్ల కార్ల విభాగంలో మారుతి ఎర్టిగా, కియా కారెన్స్ ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. ఈ విభాగంలో ప్రీమియం కార్లు అప్‌గ్రేడ్ చేయబడిన మారుతి 6, కియా కారెన్స్ క్లావిస్. అతి తక్కువ ధర ఆధారంగా ఈ రెండు కార్లకు సవాలు విసరిన 7 సీట్ల కారు ఇప్పుడు లక్ష రూపాయలు తగ్గింది. దేశంలోనే అత్యంత చౌకైన 7 సీట్ల కారు రెనాల్ట్ ట్రైబర్. దీనిపై మే నెలలో రూ. లక్ష వరకు తగ్గింపు లభిస్తుంది. దీనితో పాటు, రెనాల్ట్ కిగర్, రెనాల్ట్ క్విడ్‌పై కూడా భారీ డిస్కౌంట్లు అందించబడుతున్నాయి.

**రెనాల్ట్ ట్రైబర్ పై డిస్కౌంట్:**

రెనాల్ట్ నుండి వచ్చిన ఈ సబ్-4 మీటర్ల 7-సీటర్ కారు 2024 తయారీ మోడల్‌పై కంపెనీ రూ. 1 లక్ష వరకు తగ్గింపును అందిస్తోంది. ఇందులో రూ.50,000 నగదు తగ్గింపు, రూ. 40,000 ఎక్స్ఛేంజ్ బోనస్ ఉన్నాయి. ఇది కాకుండా 2025 లో తయారు చేసిన మోడల్‌పై కంపెనీ రూ. 50,000 నగదు తగ్గింపును ఇస్తోంది. ఈ కారు ధర రూ. 6.15 లక్షల నుండి ప్రారంభమై రూ. 8.98 లక్షల వరకు ఉంటుంది. ఈ ధర ఎక్స్-షోరూమ్ ధర. రెనాల్ట్ ట్రైబర్ 1.0 లీటర్ పెట్రోల్ ఇంజన్‌ను పొందుతుంది. ఇది 72 శక్తిని ఉత్పత్తి చేస్తుంది.

**రెనాల్ట్ క్విడ్, రెనాల్ట్ కిగర్ పై ఆఫర్లు:**

మే నెలలో కంపెనీ అతి చిన్న, చౌకైన కారు రెనాల్ట్ క్విడ్ కూడా లక్ష రూపాయల వరకు తగ్గింపును పొందవచ్చు. ఇది 2024 తయారీ మోడల్‌లో కూడా అందుబాటులో ఉంది. మరోవైపు, మీరు 2025లో తయారైన కారును కొనుగోలు చేస్తే, మీకు రూ.25,000 తగ్గింపు లభిస్తుంది. ఇందులో నగదు తగ్గింపు, ఎక్స్ఛేంజ్ బోనస్, ఇతర పథకాల కింద తగ్గింపులు ఉన్నాయి. ఈ కారు ధర రూ.4.70 లక్షల నుండి ప్రారంభమవుతుంది. దీనికి 1.0 లీటర్ పెట్రోల్ ఇంజన్ లభిస్తుంది. ఇది 69 శక్తిని ఉత్పత్తి చేస్తుంది. దీని టాప్ వేరియంట్ ధర రూ. 6.45 లక్షల వరకు పెరుగుతుంది. మీడియా నివేదికల ప్రకారం.. రెనాల్ట్ కిగర్ పై రూ.లక్ష వరకు తగ్గింపు ఆఫర్ కూడా ఉంది. ఈ కాంపాక్ట్ %ూఖఎ% 2024 మోడల్‌లో ట్రైబర్ లాంటి ఆఫర్ ఉంది. కాగా కంపెనీ 2025 మోడల్‌పై రూ. 50,000 వరకు తగ్గింపును ఇస్తోంది. ఈ కారులో 1.0 లీటర్ పెట్రోల్ ఇంజన్ ఉంది. ఇది మాన్యువల్‌లో 72 శక్తిని, ఆటోమేటిక్‌లో 100 %నూ% శక్తిని ఉత్పత్తి చేస్తుంది. నిస్సాన్ మాగ్నైట్, హ్యుందాయ్ వెన్యూ లకు ప్రత్యర్థి అయిన ఈ కారు ధర రూ. 6.15 లక్షల నుండి ప్రారంభమై రూ. 11.23 లక్షల వరకు ఉంటుంది.

# పోస్టాఫీసులో అద్భుతమైన స్కీమ్.. ఇందులో డిపాజిట్ చేస్తే రూ.2 లక్షల వడ్డీ




పోస్ట్ ఆఫీస్ టీడీ పథకంలో కస్టమర్లు హామీతో చాలా స్థిర వడ్డీ రేటును పొందుతారు. సాధారణ పౌరుడు అయినా లేదా సీనియర్ సిటిజన్ అయినా, అందరు కస్టమర్లు పోస్టాఫీసు ఖాతాపై ఒకే వడ్డీని పొందుతారు. కనీస బ్యాలెన్స్.. పోస్టాఫీసు పొదుపు పథకాలపై మంచి వడ్డీ రేటును పొందవచ్చు. బ్యాంకులతో పోలిస్తే పోస్టాఫీసు వడ్డీ రేట్లు ఇప్పుడు మరింత ఆకర్షణీయంగా మారాయి. పోస్టాఫీసు ఒక పథకం గురించి తెలుసుకుందాం. దీనిలో మీరు రూ. 5 లక్షలు డిపాజిట్ చేస్తే, మీకు నేరుగా రూ.2,24,974 స్థిర వడ్డీ లభిస్తుంది. టీడీ అకౌంట్ (టైమ్ డిపాజిట్) పోస్టాఫీసులో ఓపెన్ చేయవచ్చు. 1 సంవత్సరం, 2 సంవత్సరాలు, 3 సంవత్సరాలు, 5 సంవత్సరాల కాలపరిమితి కలిగిన (టైమ్ డిపాజిట్) ఖాతాలు పోస్టాఫీసులో తీసుకోవచ్చు. పోస్టాఫీస్ తన కస్టమర్లకు 1 సంవత్సరం పై 6.9 శాతం, 2 సంవత్సరాల పై 7.0 శాతం, 3 సంవత్సరాల పై 7.1 శాతం, 5 సంవత్సరాల పై 7.5 శాతం వడ్డీ రేటును అందిస్తోంది. మీరు పోస్టాఫీసులో 5 సంవత్సరాల టీడీలో రూ. 5 లక్షలు డిపాజిట్ చేస్తే, మెచ్యూరిటీ సమయంలో మీకు మొత్తం రూ. 7,24,974 లభిస్తాయి. ఈ మొత్తంలో పెట్టుబడి 5,00,000 తో పాటు వడ్డీ రూ.2,24,974 కూడా ఉంటుంది. పోస్ట్ ఆఫీస్ టీడీ పథకంలో కస్టమర్లు హామీతో చాలా స్థిర వడ్డీ రేటును పొందుతారు. సాధారణ పౌరుడు అయినా లేదా సీనియర్ సిటిజన్ అయినా, అందరు కస్టమర్లు పోస్టాఫీసు ఖాతాపై ఒకే వడ్డీని పొందుతారు. కనీస బ్యాలెన్స్ రూ.1000 టైమ్ డిపాజిట్ ఖాతాలో డిపాజిట్ చేయవచ్చు. గరిష్ట డిపాజిట్‌పై పరిమితి లేదు. పోస్టాఫీసులో మీరు జమ చేసిన డబ్బు పూర్తిగా సురక్షితంగా ఉంటుందని గుర్తించుకోవాలి. పోస్టాఫీసు అనేది ఒక ప్రభుత్వ వ్యవస్థ. దీనిని కేంద్రం నిర్వహిస్తుంది. పోస్టాఫీసులో జమ చేసిన ప్రతి డబ్బుకు భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యత. ఇటీవలి కాలంలో పెట్టుబడుల పట్ల ప్రజల్లో అవగాహన కూడా పెరిగింది. ప్రజలు తమ డబ్బును పోస్టాఫీసులతో పాటు బ్యాంకులలో కూడా పెట్టుబడి పెడుతున్నారు. బ్యాంకుల మాదిరిగానే, పోస్టాఫీసులో కూడా అనేక మంచి పథకాలు అమలు అవుతున్నాయి.

## ఎముకల నుంచి టక్ టక్‌మని శబ్దం వస్తుందా.. ఇదే కారణం.. ఈ ఫుడ్స్ మానేయకుంటే డేంజరే!



కూర్చున్నా, లేచినా కాస్త కదిలినా ఒంట్లోని ఎముకల నుంచి టక్ టక్ మనే క్రాక్ అవుతున్న శబ్దం వస్తుంటుంది. చాలా మంది దీన్ని లైట్ తీసుకుంటుంటారు. కానీ ఇది త్వరలోనే మీరు అనారోగ్యం బారిన పడబోతున్నారని తెలిపే సంకేతం. ఒంట్లో వాతం ఎక్కువైతే ఎముకల నుంచి ఇలాంటి శబ్ధం వస్తుంటుంది. అంతేకాదు అధిక వాతం వల్ల కలిగే సమస్యలు, అవి కీళ్ళ నొప్పులు, ఎముకల రాపిడి వంటివి, రోజువారీ జీవితాన్ని ఇబ్బందికరం చేస్తాయి. ఇలాంటి సమస్యలున్న వారు రాత్రి భోజనాన్ని త్వరగా పూర్తి చేయడం జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికి ఎంతగానో దోహదపడుతుంది. ఈ అలవాటు శరీరానికి ఆహారాన్ని సరిగా జీర్ణం చేసుకునేందుకు తగిన సమయాన్ని అందిస్తుంది. వాతం ఉన్నవారు రాత్రి భోజనాన్ని ముందుగానే చేయడం మంచిది. ఇది జీర్ణవ్యవస్థకు ఆహారాన్ని సమర్థవంతంగా జీర్ణం చేసేందుకు తగిన సమయాన్ని ఇస్తుంది. కడుపులో ఆహారం చేరడం, జీర్ణం కావడం, పోషకాలను శోషించడం వంటి ప్రక్రియలను సులభతరం చేస్తుంది. అలాగే, రాత్రి భోజనం తర్వాత మరుసటి రోజు ఉదయం అల్పాహారం వరకు ఎక్కువ సమయం లభించడం వల్ల జీర్ణవ్యవస్థ స్వీయ-మరమ్మత్తు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. దీనివల్ల జీర్ణ సమస్యలు తగ్గి, శరీరం ఆరోగ్యంగా ఉంటుంది.

### నిద్ర నాణ్యతలో మెరుగుదల

రాత్రి త్వరగా భోజనం చేయడం నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది. భోజనం, నిద్ర మధ్య కనీసం మూడు గంటల వ్యవధి ఉండటం వల్ల శరీరం ఆహారాన్ని జీర్ణం చేసుకుని విశ్రాంతి స్థితిలోకి వెళ్తుంది. ఆలస్యంగా భోజనం చేస్తే, జీర్ణ ప్రక్రియ నిద్రను భంగం చేసి, నిద్రలేమి సమస్యను తెచ్చిపెడుతుంది. కాబట్టి, గాఢ నిద్ర కోసం రాత్రి భోజనాన్ని సాయంత్రం 7 లేదా 8 గంటలలోపు పూర్తి చేయడం మంచిది.

### వాత సమస్యలు

శరీరంలో వాతం అధికంగా ఉన్నప్పుడు కీళ్ళ నొప్పులు, ఎముకల నుండి శబ్దాలు, మోకాళ్ళలో జిగురు తగ్గడం వంటి సమస్యలు తలెత్తుతాయి. ఈ సమస్యలు ఎముకల రాపిడికి దారితీసి తీవ్ర నొప్పిని కలిగిస్తాయి. అధిక వాతం వల్ల కలిగే అసౌకర్యాన్ని తగ్గించడానికి సహజమైన చిట్కా ఒకటి ఉంది, దీనిని 15 రోజుల పాటు క్రమం తప్పకుండా అనుసరిస్తే గణనీయమైన ఉపశమనం లభిస్తుందని నిపుణులు చెబుతున్నారు.

### కడుపు ఉబ్బరం

వాతం జీర్ణవ్యవస్థలో చిక్కుకోవడం వల్ల కడుపు ఉబ్బరం ఏర్పడుతుంది. ఇది కడుపులో బరువుగా, ఉబ్బిన భావనను కలిగిస్తుంది. కొన్ని సందర్భాల్లో, కడుపు పరిమాణం పెరిగినట్లు కనిపిస్తుంది, దీనిని డిస్టెన్షన్ అంటారు. ఇది ఇరిటబుల్ బౌల్ సిండ్రోమ్ (%×దీ%) వంటి జీర్ణ సమస్యల వల్ల తీవ్రమవుతుంది.

### వాత నొప్పులకు సహజ చిట్కా

సొంఠి 50 గ్రాములు, మెంతులు 50 గ్రాములు, వాము 50 గ్రాములు తీసుకుని, వీటిని కలిపి మెత్తని పొడిగా చేయాలి. ఈ పొడిని రోజూ ఒక గ్లాసు గోరువెచ్చని నీటిలో ఒక టీస్పూన్ కలిపి తాగాలి. రుచి కోసం కొద్దిగా తేనె లేదా బెల్లం పొడి జోడించవచ్చు. డయాబెటిస్ ఉన్నవారు బెల్లం జోడించకుండా, తేనెను మితంగా ఉపయోగించడం లేదా సాదా పొడిని తీసుకోవడం మంచిది. ఈ చిట్కా కీళ్ళ నొప్పులు, వాత సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది.

### వాతం పెంచే ఆహారాలు

### అధిక ఫైబర్ ఆహారాలు

బీన్స్, బ్రోకలీ, క్యాబేజీ, కాలీఫ్లవర్, ఆస్పరాగస్, బ్రస్సెల్స్ స్ప్రౌట్స్ వంటి అధిక ఫైబర్ ఆహారాలు వాతాన్ని పెంచుతాయి. ఇవి రాఫినోస్ అనే కాంప్లెక్స్ షుగర్‌ను కలిగి ఉంటాయి, ఇది చిన్న ప్రేగులలో జీర్ణం కాకుండా పెద్ద ప్రేగులలో బ్యాక్టీరియా ద్వారా విచ్ఛిన్నమవుతుంది, ఫలితంగా హైడ్రోజన్, కార్బన్ డయాక్సైడ్, మీథేన్ వాయువులు ఏర్పడతాయి.

### లాక్టోస్ కలిగిన ఆహారాలు

పాలు, జున్ను, ఐస్‌క్రీమ్ వంటి డైరీ ఉత్పత్తులలో లాక్టోస్ ఉంటుంది. లాక్టేస్ ఎంజైమ్ లోపం ఉన్నవారిలో (లాక్టోస్ అసహనం) ఈ ఆహారాలు వాతాన్ని పెంచుతాయి. లాక్టోస్ జీర్ణం కాకుండా పెద్ద ప్రేగులలో బ్యాక్టీరియా ద్వారా ఫెర్మెంట్ అవుతుంది, దీనివల్ల వాతం ఏర్పడుతుంది.

### ఫ్రక్టోస్, సార్బిటాల్ కలిగిన ఆహారాలు

ఆపిల్, పీచ్, బనానా, రైసిన్స్ వంటి పండ్లలో ఫ్రక్టోస్, సార్బిటాల్ అనే సహజ చక్కెరలు ఉంటాయి, ఇవి కొందరిలో జీర్ణం కాక వాతాన్ని పెంచుతాయి. సార్బిటాల్ చక్కెర రహిత గమ్, క్యాండీలలో కూడా ఉంటుంది, ఇది పెద్ద ప్రేగులలో ఫెర్మెంట్ అవుతుంది.

### కార్బోనేటెడ్ పానీయాలు

సోడా, బీర్, స్పార్క్లింగ్ వాటర్ వంటి కార్బోనేటెడ్ పానీయాలు గాలిని జీర్ణవ్యవస్థలోకి పంపుతాయి, దీనివల్ల త్రేన్పులు, ఉబ్బరం పెరుగుతాయి. ఈ పానీయాలు అధిక గాలిని మింగడానికి కూడా కారణమవుతాయి.

### గ్లూటెన్ కలిగిన ఆహారాలు

గోధుమలు, బార్లీ, రై వంటి గ్లూటెన్ కలిగిన ధాన్యాలు సెలియాక్ వ్యాధి లేదా గ్లూటెన్ సెన్సిటివిటీ ఉన్నవారిలో వాతాన్ని పెంచుతాయి. ఈ ఆహారాలు జీర్ణం కాకుండా పెద్ద ప్రేగులలో ఫెర్మెంట్ అవుతాయి.

## కంటి ఆరోగ్యం కోసం ఖచ్చితంగా ఈ పండ్లు తినాల్సిందే



కంటి ఆరోగ్యాన్ని పరిరక్షించడంలో ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది. కొన్ని ప్రత్యేకమైన పండ్లు జుట్టు, చర్మం వంటి వాటి ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి అవసరమైన పోషకాలను అందించడంతో పాటు కంటి చూపును కూడా మెరుగుపరుస్తాయి. కంటి సమస్యలను తగ్గించుకోవడానికి సహాయపడే పండ్లను తీసుకోవడం ద్వారా మీరు మీ కంటి ఆరోగ్యాన్ని పెంపొందించవచ్చు. అలాంటి కొన్ని పండ్ల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. మామిడి పండ్లలో ఉండే బీటా కెరోటిన్ వల్ల అది శరీరంలో విటమిన్ ఏగా మారుతుంది. విటమిన్ ఏ కంటి ఆరోగ్యానికి ఎంతో అవసరం. దీని వల్ల కంటి వెలుగు మెరుగుపడుతుంది. మామిడి పండ్లు తింటే రేచీకటి సమస్యలు, కంటి కురులు తగ్గిపోతాయి. ఇవి కంటి ఆరోగ్యాన్ని పెంచేందుకు సహాయపడతాయి. బొప్పాయిలో పుష్కలంగా ఉండే విటమిన్ సి, విటమిన్ ఇ, బీటా కెరోటిన్ కంటి ఆరోగ్యానికి బాగా ఉపయోగపడతాయి. ఈ పండ్లు కంటి కీళ్లను కాపాడే ప్రక్రియలను ప్రోత్సహిస్తాయి. బొప్పాయి తినడం వల్ల కంటి సంబంధిత వ్యాధులు తగ్గుతాయి. అలాగే కంటి వెలుగును పెంచడంలో కూడా సహాయపడతాయి. కివీలో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఈ విటమిన్ కంటిలోని రక్తనాళాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. కివీ పండ్లు కంటిలోని రక్త ప్రసరణను పెంచి.. కంటి సమస్యలు దూరం చేయడంలో సహాయపడతాయి. కివీ తినడం ద్వారా కంటి ఆరోగ్యం మెరుగుపడుతుంది. నేరేడు పండ్లలో బీటా కెరోటిన్ అధికంగా ఉంటుంది. ఇది శరీరంలో విటమిన్ ఎగా మారి కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఈ పండ్లు కంటి సంబంధిత సమస్యలను తగ్గించడంలో, దృష్టి సమస్యలను నివారించడంలో సహాయపడతాయి. పుచ్చకాయలు అధికంగా నీటిని కలిగి ఉంటాయి. ఈ పండ్లు కంటిని హైడ్రేటెడ్‌గా ఉంచటంలో కీలకమైనవి. పుచ్చకాయలు తింటే కంటి సమస్యలు తగ్గిపోతాయి. ఇవి పొడి కన్నుల సమస్యను తగ్గించడంలో కూడా సహాయపడతాయి. అరటి పండ్లలో విటమిన్ ఏ, పొటాషియం పుష్కలంగా ఉంటాయి. వీటి వల్ల కంటి ఆరోగ్యం మెరుగుపడుతుంది. అరటి పండ్లు కంటి న్యూట్రియంట్స్‌ని పునరుద్ధరించడంలో సహాయపడతాయి. ఇవి కంటి సంబంధిత సమస్యలను కూడా తగ్గిస్తాయి. డ్రాగన్ ఫ్రూట్ రుచికరమైన పండు.. ఇది విటమిన్ సి పుష్కలంగా కలిగి ఉంటుంది. ఈ పండులోని పోషకాలు కంటి ఆరోగ్యాన్ని పటిష్టం చేస్తాయి. డ్రాగన్ ఫ్రూట్ తినడం వల్ల కంటి వెలుగు పెరిగి కంటి సమస్యలు తగ్గిపోతాయి. సీతాఫలం ఎంతో రుచికరమైన పండు. ఇందులో విటమిన్ బి, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. వీటి వల్ల కంటి ఆరోగ్యం మెరుగుపడుతుంది. సీతాఫలం కంటి ఆరోగ్యాన్ని పరిరక్షించే పోషకాలను అందిస్తుంది. సిట్రస్ పండ్లు కూడా కంటి ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమైనవి. నారింజ, నిమ్మ, జామ, ద్రాక్ష వంటి పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఈ పండ్లు కంటి కీళ్లను కాపాడటంలో, దృష్టి సమస్యలు తగ్గించడంలో సహాయపడతాయి. సిట్రస్ పండ్లలోని యాంటీఆక్సిడెంట్లు కంటిని ఆరోగ్యంగా ఉంచుతాయి. కంటి ఆరోగ్యం నిరంతరం కాపాడుకోవాలి. అందుకు సరైన ఆహారం, ముఖ్యంగా పండ్లు తీసుకోవడం చాలా అవసరం. మామిడి, బొప్పాయి, కివీ, నేరేడు, పుచ్చకాయలు వంటి పండ్లను ఆహారంలో చేర్చుకుంటే కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చు. ఈ పండ్లను ప్రతిరోజూ తీసుకోవడం ద్వారా కంటి సంబంధిత సమస్యలు తగ్గిపోతాయి.

## జుట్టు సమస్యలతో ఇబ్బంది పడుతున్నారా..? ఇలా చేయండి.. మంచి రిజల్ట్ ఉంటుంది..!



ప్రతి ఒక్కరికీ మంచిగా, ఒత్తుగా జుట్టు ఉండాలని ఉంటుంది. కానీ ఇప్పుడున్న లైఫ్‌స్టైల్, సరైన తిండి తినకపోవడం, టెన్షన్ల వల్ల చాలా మందికి జుట్టు సమస్యలు వస్తున్నాయి. కొందరికైతే చిన్న వయసులోనే జుట్టు ఊడటం, తెల్లబడటం జరుగుతోంది. దీనికి మంచి పరిష్కారం మందార పువ్వు. ఇది జుట్టు ఆరోగ్యాన్ని పెంచుతుంది. చిన్న వయసులోనే జుట్టు నెరిసిపోవడం, తెల్లగా మారడం, బలహీనంగా ఉండటం వంటి సమస్యలు వస్తాయి. మందార పువ్వులో ఉండే విటమిన్లు, అమైనో ఆమ్లాలు, పోషకాలు జుట్టును బలంగా చేయడానికి, పెరగడానికి సహాయపడతాయి. మందార పువ్వు జుట్టు మొదళ్లను గట్టిగా చేసి వాటికి రక్షణ ఇస్తుంది. దీనిలో ఉండే పోషకాలు జుట్టుకు కావలసిన ప్రోటీన్ ను అందించి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. మందార పువ్వు చుండ్రును తగ్గించడంలో కూడా బాగా పని చేస్తుంది. చుండ్రు వల్ల తల దురదగా ఉండటం, జుట్టు పాడవడం జరుగుతుంది. మందార పువ్వు ఈ సమస్యను తగ్గించి తలని శుభ్రంగా ఉంచుతుంది. ఇది జుట్టుకు చాలా మంచిది. కొన్ని మందార పువ్వులు తీసుకొని మెత్తగా రుబ్బి రసం తీయాలి. ఈ రసంలో కొంచెం పెరుగు, కొద్దిగా కాఫీ పొడి వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని జుట్టుకు పట్టించి 45 నిమిషాల తర్వాత తలస్నానం చేయాలి. ఇలా చేస్తే జుట్టు బలంగా మారుతుంది.. తెల్ల జుట్టు కూడా నల్లగా మారే అవకాశం ఉంది. మందార పువ్వులు, ఆకులు నీటిలో వేసి మరిగించాలి. ఆ నీరు చల్లారిన తర్వాత జుట్టు కడగడానికి ఉపయోగించాలి. ఇలా చేస్తే జుట్టు శుభ్రంగా ఉంటుంది, చుండ్రు సమస్యలు తగ్గుతాయి. మందార పువ్వులో ఉండే పోషకాలు, ముఖ్యంగా విటమిన్ సి, అమైనో ఆమ్లాలు జుట్టు బాగా పెరగడానికి సహాయపడతాయి. ఇవి జుట్టును బలంగా చేసి దాని కుదుళ్లను గట్టిపరుస్తాయి. జుట్టు లోపలి నుండి ఆరోగ్యంగా ఉండటానికి మందార పువ్వులోని పోషకాలు చాలా ముఖ్యం. జుట్టు సమస్యలు వచ్చినప్పుడు మందార పువ్వు ఒక మంచి, సహజమైన పరిష్కారం. ఇది జుట్టును బలంగా చేయడమే కాకుండా చుండ్రును కూడా తగ్గిస్తుంది. జుట్టు పెరగడానికి, ఆరోగ్యంగా ఉండటానికి మందార పువ్వు ఒక అద్భుతమైన సహజ చిట్కా. మందార పువ్వు జుట్టు ఆరోగ్యానికి చాలా ఉపయోగకరమైన సహజమైన మందు. మంచి ఆహారం తీసుకుంటూ మందార పువ్వును వాడితే జుట్టు బలంగా, ఆరోగ్యంగా ఉంటుంది. ఇది జుట్టు పెరగడానికి, చుండ్రు తగ్గడానికి, జుట్టు శుభ్రంగా ఉండటానికి బాగా సహాయపడుతుంది. మందార పువ్వు జుట్టుకు చాలా మంచిదైనా.. మొదటిసారి వాడేటప్పుడు కొంచెం జాగ్రత్తగా ఉండాలి. కొందరికి ఇది పడకపోవచ్చు, దురదలు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి జుట్టు మొత్తానికి పెట్టే ముందు కొంచెం చర్మం మీద రాసి చూడాలి. ఏ ఇబ్బంది లేకపోతేనే వాడాలి.

## పాలబువ్వ మీకూ ఇష్టమా..? ఇకపై తినే ముందు ఈ విషయం గుర్తుంచుకోండి..



మిల్క్ రైస్ మీరెప్పుడైనా తిన్నారా? దీన్ని తయారు చేయడం కూడా చాలా సులభం. అందువల్ల రోజుకు కనీసం ఒక్కసారైనా పాలు తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందొచ్చు. చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ పాలు, అన్నం మిక్స్ చేసి తినవచ్చు. కాబట్టి దీని ప్రయోజనాలు ఏమిటో? దీనిని ఎందుకు తినాలో? ఇది ఎలాంటి ఆరోగ్య సమస్యలకు మంచిదో ఇక్కడ తెలుసుకుందాం.. ఆరోగ్యం బాగోలేనప్పుడు మాత్రమే చాలా మందికి పాలు తాగే అలవాటు ఉంటుంది. కానీ మీరు తెలుసుకోవాల్సిన ముఖ్య విషయం ఏమంటే.. మరిదేనిలోనూ లభించనంత పోషకాలు పాలల్లో మాత్రమే లభిస్తాయి. మిల్క్ రైస్ మీరెప్పుడైనా తిన్నారా? దీన్ని తయారు చేయడం కూడా చాలా సులభం. అందువల్ల రోజుకు కనీసం ఒక్కసారైనా పాలు తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందొచ్చు. చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ పాలు, అన్నం మిక్స్ చేసి తినవచ్చు. కాబట్టి దీని ప్రయోజనాలు ఏమిటో? దీనిని ఎందుకు తినాలో? ఇది ఎలాంటి ఆరోగ్య సమస్యలకు మంచిదో ఇక్కడ తెలుసుకుందాం.. పాలు, అన్నం మిక్స్ చేసిన ఆహారం పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది. శరీరానికి వివిధ ప్రయోజనాలను అందిస్తుంది. ఎందుకంటే పాలలో కాల్షియం, ప్రోటీన్, విటమిన్ డి, విటమిన్ బి12 ఉంటాయి. ఇవి ఎముకలు, దంతాలు, కండరాలు, నరాలను బలపరుస్తాయి. ఇది ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి కూడా సహాయపడుతుంది. బియ్యంలో కార్బోహైడ్రేట్లు కూడా ఉంటాయి. ఇవి శక్తికి మూలం. ఈ రెండింటినీ కలిపి తింటే, అవి మన శరీరానికి అవసరమైన అన్ని పోషకాలను అందిస్తాయి.

### పాలు, అన్నం కలిగి తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఇవే..

సాధారణంగా పాలు, అన్నం శరీరానికి త్వరిత శక్తిని అందిస్తాయి. ముఖ్యంగా ఉదయం పూట వీటిని తీసుకోవడం వల్ల రోజంతటికి అవసరమైన శక్తి లభిస్తుంది. అదనంగా పాలు, అన్నం సులభంగా జీర్ణమవుతాయి. పాలు తీసుకోవడం వల్ల ఎలాంటి సమస్యలు లేకపోతే రోజూ తీసుకోవచ్చు. పాలు, అన్నం కలిపి తీసుకోవడం వల్ల ఎక్కువసేపు కడుపు నిండినట్లు అనిపిస్తుంది. ఇది అతిగా తినే ధోరణిని కూడా తగ్గిస్తుంది.

### కొత్త బాస్ ఎవరో తెలుసా..?

### ఎవరికి మంచిది కాదు?

పాలు తాగేటప్పుడు జీర్ణ సమస్యలు ఎదుర్కొనే వారు భోజనంలో పాలు, అన్నం కలిపి తినకూడదు. ఒకవేళ తినాల్సి వస్తే ముందుగా వైద్యుడిని సంప్రదించడం మంచిది. పాలు, అన్నం.. అధిక కేలరీలు కలిగిన ఆహారాలు. ఇవి బరువు పెరగడానికి కారణమవుతాయి. క్రమం తప్పకుండా తీసుకుంటే బరువు పెరిగే అవకాశం ఉంది. కాబట్టి దీన్ని తినేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. అన్నింటికంటే ముఖ్యంగా పాల్ కలిపిన అన్నం తీసుకునే ముందు మీ శారీరక స్థితి, ఆహారాన్ని జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. అవసరమైతే వైద్య సలహా తీసుకోవాలి.

**గమనిక:** ఈ కంటెంట్ సాధారణ సమాచారాన్ని మాత్రమే అందిస్తుంది. మరింత సమాచారం కోసం వైద్యుడిని సంప్రదించడం మంచిది.

## ఉదయం పరగడుపున ఈ నీళ్లు తాగితే బరువు తొందరగా తగ్గుతారు..!



నిమ్మరసంలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు, ఇతర పోషకాలు చాలా ఉన్నాయి. ఇవి శరీరంలో ఉన్న కొవ్వు, విష పదార్థాలను త్వరగా కరిగించడంలో సహాయపడతాయి. మరోవైపు తేనె తాగితే శరీరం వెంటనే శక్తివంతం అవుతుంది. ఈ రెండు పదార్థాలు కలిపి తాగడం వల్ల జీవక్రియలు వేగంగా జరిగి శరీరంలోని వాడిన కేలరీలను తగ్గిస్తాయి. బరువు తగ్గాలనుకునే వారు ప్రతి రోజు ఉదయం ఖాళీ కడుపుతో నిమ్మరసం, తేనె కలిపి తాగడం ప్రారంభిస్తే.. వారు త్వరగా ఫలితాలు గమనిస్తారు. ఇది రక్తంలో ఉండే కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో, శరీరంలో చెడు కొవ్వును తొలగించడంలో సహాయపడుతుంది. ఉదయం ఈ నీరు తీసుకుంటే.. శరీరంలో ఉన్న అన్ని విష పదార్థాలు బయటకు వెళ్ళిపోతాయి. దీని వల్ల శరీరం శుభ్రంగా ఉంటూ.. ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది. బరువు తగ్గడానికి వేడి నీటిలో నిమ్మరసం, తేనె కలిపి తాగడం కూడా చాలా ప్రయోజనకరమైనది. వేడి నీటిలో ఈ రెండు పదార్థాలను కలిపి తాగడం వల్ల జీవక్రియ వేగంగా పెరుగుతుంది. ఇది శరీరంలో శక్తిని పెంచుతుంది. అలాగే వేడి నీటిలో కలిపి తాగడం వల్ల డీటాక్స్ విధానం మరింత బాగా పనిచేస్తుంది. ఇది శరీరంలోని విష పదార్థాలను తొలగించి.. శరీరాన్ని శుభ్రంగా ఉంచుతుంది. నిమ్మ తేనె నీటిని ఏ సమయమైనా తాగవచ్చు. అయితే ఉదయం ఖాళీ కడుపుతో తాగడం మంచిది. ఉదయం తీసుకున్నప్పుడు శరీరంలో డిటాక్స్ విధానం మరింత ప్రభావవంతంగా పనిచేస్తుంది. అలాగే ఈ నీరు మధ్యాహ్నం లేదా రాత్రి కూడా తాగవచ్చు. ఇది శరీరానికి శక్తినిస్తుంది.. రాత్రిపూట ఎలాంటి ఇబ్బంది లేకుండా మంచి నిద్ర పట్టేలా చేస్తుంది. నిమ్మ తేనె నీరు ఆరోగ్యానికి చాలా ఉపయోగకరమైనది అయినప్పటికీ.. దాన్ని ఎక్కువగా తీసుకోవడం వల్ల కడుపులో యాసిడ్ సమస్యలు ఏర్పడవచ్చు. కాబట్టి దీనిని తక్కువ మోతాదులో తీసుకోవడం మంచిది. రోజులో ఒకటి లేదా రెండు సార్లు మాత్రమే ఈ నీరు తాగడం సరిపోతుంది.

## ఫ్రిజ్ లో నిల్వ చేసిన మాంసాన్ని తింటున్నారా అయితే ఇది మీ కోసమే



ఫ్రిజ్ నుండి తీసిన మాంసాన్ని సరైన ఉష్ణోగ్రతలో ఉంచకపోతే.. అందులోని బ్యాక్టీరియా అనుకూల పరిస్థితుల్లో వేగంగా పెరుగుతుంది. చూడటానికి మాంసం తాజాగా అనిపించినప్పటికీ అది విషపూరితమయ్యే అవకాశం ఉంది. దీనిని నివారించడానికి మాంసాన్ని తరచుగా వేడిగా లేదా చల్లగా ఉంచడం చాలా ముఖ్యం. ఫ్రిజ్ నుండి మాంసాన్ని బయటకు తీసినప్పుడు, దాని పైభాగం త్వరగా చల్లదనాన్ని కోల్పోతుంది.. అయితే లోపలి భాగం ఎక్కువసేపు చల్లగా ఉంటుంది. ఇది వండే సమయంలో రుచిలో మార్పులకు దారితీయవచ్చు. దీనివల్ల కొన్ని భాగాలు బాగా ఉడికి మరికొన్ని భాగాలు సరిగా ఉడకకపోవచ్చు. ఫ్రిజ్‌లో ఉంచిన మాంసాన్ని వండేటప్పుడు ఒకేసారి అధిక వేడితో కాకుండా.. అన్ని భాగాలు పూర్తిగా ఉడికేలా చూడాలి. మాంసం సరిగ్గా ఉడకడానికి ముందుగా ఉష్ణోగ్రతను క్రమంగా పెంచాలి. ఫ్రిజ్‌లో మాంసం నిర్దిష్ట ఉష్ణోగ్రత వద్ద ఉండాలి. సాధారణంగా 4 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువ ఉష్ణోగ్రతలో ఉంచడం ఉత్తమం. ఈ ఉష్ణోగ్రత బ్యాక్టీరియా వృద్ధిని నిరోధిస్తుంది. ఫ్రిజ్‌లో మాంసాన్ని కింద ఉండే అరలో ఉంచడం వల్ల అది ఎక్కువసేపు చల్లగా ఉంటుంది. ఫ్రిజ్ నుండి మాంసాన్ని తీసిన తర్వాత కాసేపు చల్లటి నీటిలో ఉంచడం మంచిది. ఈ ప్రక్రియ మాంసం చల్లగా ఉండటానికి, బ్యాక్టీరియా పెరిగే అవకాశాలను తగ్గించడానికి సహాయపడుతుంది. నీటిలో ఉంచిన తర్వాత దానిని వేడి లేదా చల్లగా ఉంచి వండటానికి ఉపయోగించవచ్చు. ఫ్రిజ్‌లో పెట్టిన మాంసాన్ని ఎక్కువ రోజులు ఉంచితే పాడైపోతుంది. కాబట్టి వాడే ముందు అది మంచిగా ఉందో లేదో బాగా చూసుకోవాలి. ఏమైనా తేడా అనిపిస్తే తినకూడదు. ఫ్రిజ్‌లో పెట్టిన మాంసాన్ని వండేటప్పుడు కొన్ని విషయాలు గుర్తుపెట్టుకుంటే ఆరోగ్యం పాడవకుండా ఉంటుంది. మాంసంలో బ్యాక్టీరియా తొందరగా పెరుగుతుంది, దానివల్ల ఫుడ్ పాయిజన్ అయ్యే ఛాన్స్ ఉంది, రుచి కూడా మారిపోతుంది. అందుకే మాంసాన్ని సరైన చల్లదనంలో ఉంచాలి, బాగా ఉడికించాలి. ఇలా చేస్తేనే మంచిగా, రుచిగా ఉంటుంది.

## పొడవైన జుట్టు సీక్రెట రోజ్ వాటర్ ఇలా రాస్తే ఒక్క వెంట్రుక కూడా రాలదు జుట్టు పెరుగుతూనే ఉంటుంది





ఇప్పటి వరకు మీరు రోజ్ వాటర్‌ని చర్మ సౌందర్యం కోసం మాత్రమే వాడి ఉంటారు. కానీ.. రోజ్ వాటర్‌ని కేశ సౌందర్యం కోసం వాడుకోవచ్చునని మీకు తెలుసా..? రోజ్ వాటర్ లో కొన్ని పదార్థాలను కలిపి రాస్తే కచ్చితంగా జుట్టు ఒత్తుగా, పొడవుగా పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. రోజ్ వాటర్ వాడితే జుట్టు రాలడం సమస్యకు కూడా పరిష్కారం దొరుకుతుందని చెబుతున్నారు. అయితే, జుట్టు సంరక్షణ కోసం రోజ్ వాటర్‌ని ఎలా వాడాలో ఇక్కడ తెలుసుకుందాం... రోజ్ వాటర్‌లో విటమిన్ ఎ, బి3, సి , విటమిన్ ఇ వంటి ముఖ్యమైన పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. జుట్టుకు రోజ్ వాటర్ అప్లై చేయటం వల్ల సహజ మెరుపును అందిస్తుంది. వెంట్రుకలను మృదువుగా చేస్తుంది. జుట్టు రాలడాన్ని అరికట్టి, జుట్టు పెరుగుదలను వేగవంతం చేస్తుంది. రోజ్ వాటర్ కుదుళ్ల ఆరోగ్యానికి సహాయపడుతుంది. ఇది చర్మాన్ని టైట్‌గా మారుస్తుంది. అధిక నూనెను గ్రహించేస్తుంది. అంతేకాదు రోజ్ వాటర్‌లో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఇది కుదుళ్ల దురదను తగ్గించేస్తుంది. చుండ్రుతో చికాకు కూడా ఉండదు. రోజ్ వాటర్ జుట్టుకు ఉపయోగించడం వల్ల సోరియాసిస్, ఎగ్జిమా వంటి సమస్య కూడా తగ్గుతుంది. జుట్టు రాలే సమస్యను కూడా రోజ్ వాటర్ తగ్గిస్తుంది. ఇందులో కుదుళ్ల ఆరోగ్యానికి తోడ్పడే గుణాలు ఉంటాయి. రోజ్ వాటర్‌ని తలకు అప్లై చేయటం వల్ల ఇది తల చర్మాన్ని శుభ్రపరిస్తుంది. జుట్టుకు తగిన తేమను అందిస్తుంది. ఇందుకోసం తలచర్మానికి రోజ్‌వాటర్ నేరుగా అప్లై చేయవచ్చు అంటున్నారు నిపుణులు. తలంతటికీ రోజ్ వాటర్ అప్లై చేసిన తరువాత రెండు, మూడు నిమిషాల పాటు నెమ్మదిగా మసాజ్ చేయాలి. ఇలా చేయటం వల్ల తలలో రక్త ప్రసరణను మెరుగుపరచి జుట్టు వృద్ధిని ప్రోత్సహిస్తుంది. తలను కిందికి వంచి రోజ్ వాటర్‌తో తలచర్మాన్ని మృదువుగా మసాజ్ చేయాలి. ఇలా చేయటం వల్ల రక్తప్రసరణను వేగంగా పెంచుతుంది. ఇందుకోసం మీ తలకు సరిపడా రోజ్ వాటర్, ఆలివ్ ఆయిల్ లేదంటే కొబ్బరినూనె కలిపి హెయిర్ మాస్క్‌గా అప్లై చేసుకోవాలి. స్మూత్‌గా మాసాజ్ చేసుకుని 30 నిమిషాల పాటు అలా వదిలేయండి. ఆ తరువాత తేలిక పాటి షాంపూతో తలస్నానం చేసుకోవాలి. తరచూ ఇలా చేస్తూ ఉంటే మీ జుట్టు మృదువుగా మెరిసేలా చేస్తుంది.

